www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
గురువారం 26 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 30 , పేజీలు : 12 వెల:రూ.5/-



## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

- నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
- సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ

## అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్

స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలిసి ప్రయాణం



## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

- అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
- కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూన్25( వెలుతురు): తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

- కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం
- ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



## నేటినుంచి నగరంలో బోనాల సందడి

- తొలిబోనం గోల్కొండతో ప్రారంభం
- నెలరోజుల పాటు బోనాల జాతర

హైదరాబాద్,జూన్25( వెలుతురు): నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల



## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది, ● పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి, ● యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్




హైదరాబాద్,జూన్25( వెలుతురు): డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు

## చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు

- ఎమర్జెన్సీ పాలన దేశానికి ఓ మాయని మచ్చ
- దేశ ప్రజల గొంతు నొక్కి కాంగ్రెస్ చేసిన అరాచకాలకు నిదర్శనం
- కాంగ్రెస్ అధికార దాహానికి ఎమర్జెన్సీ నిదర్శనం
- ఇందిరను మించిన దురాలోచన రాహుల్ గాంధీది
- ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చేందుకు 99 సార్లు 356 ఆర్టికల్ ను దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ వెలుతురు జూన్ 25: దేశంలో ఎమర్జెన్సీ పాలనకు నేటికి 50 ఏళ్లు. 1975 జూన్ 25 నుండి 21 నెలలపాటు ఎమర్జెన్సీ పాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశ ప్రజల గొంతును నొక్కేశారు. కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమెర్జెన్సీ పాలన ఓ నిదర్శనం. అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైన తొక్కేందుకు, చివరకు ప్రజల ప్రాణాలను తీసేందుకు, ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ. ఎమెర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతిపక్ష నాయకులను, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, జనసంఘ్ నాయకులను మీసా కింద జైళ్లలో పెట్టారు. పత్రికలపై సెన్సార్ విధించారు. పౌరుల ప్రాథమిక హక్కులను హరించారు. మానవ హక్కులను, స్వేచ్ఛను హరించి వేశారు. ప్రశ్నించిన ఎంపీల సభ్యత్వాన్ని కూడా రద్దు చేసిన నీచమైన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే.
తెలుగు రాష్ట్రాల్లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన డీఎస్పీ రెడ్డి గారు, జంగారెడ్డి గారు, వి.రామారావు గారు, జూపూడి యజ్ఞ నారాయణ గారు, పీవీ చలపతి రావు గారు, వెంకయ్య నాయుడు గారు, సీహెచ్ విద్యాసాగర్ రావు గారు, ఇంద్రసేనా రెడ్డి గారు, అశోక్ యాదవ్ గారు తదితర ఏబీవీపీ, జనసంఘ్ కార్యకర్తలతోపాటు చాలా మంది సంఘ్ పరివార్ కార్యకర్తలను అరెస్ట్ చేసిన చరిత్ర కాంగ్రెస్ దే. ఎమెర్జెన్సీ కాలంలో సంజయ్ గాంధీ బృందం చేసిన అరాచకాలకు అంతులేదు.
ఎమర్జెన్సీ పాలనతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ ను ఓడించినా ఆ పార్టీ నేతల్లో మార్పు రాకపోవడం సిగ్గు చేటు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి, ● సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్

సిద్దిపేట,జూన్25( వెలుతురు): బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని




## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

- మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి
- రాష్ట్ర ఎన్నికలసంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం




హైదరాబాద్,జూన్25 ( వెలుతురు): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు




జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును

## నేడు అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన



- రాజమండ్రికి వస్తున్న కేంద్రమంత్రి షెకావత్
- కార్యక్రమంలో పాల్గొననున్న డిప్యూటి సిఎం పవన్

రాజమండ్రి,జూన్ 25( వెలుతురు): అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్రమంత్రి షెకావత్ గురువారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమలంఓ పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గురువారం రాజమండ్రిలో పర్యటించనున్నారు. కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌తో కలిసి అఖండ గోదావరి ప్రాజెక్ట్‌కి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ షెడ్యూల్ ఖరారైంది. గురువారం ఉదయం 8.35 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి రాజమండ్రి ఎయిర్ పోర్టుకు ఆయన బయలుదేరనున్నారు. 9.30

## నేడు గుంటూరులో సిఎం చంద్రబాబు పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి అనిత
- గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నామని వెల్లడి





## భారత్ ఆయుధ సంపత్తి పెరుగుతోంది

- పాక్‌పై మరోమారు దాడి చేసిన ఆశ్చర్యం లేదు
- పాక్ విపక్ష నేత ఒమర్ అయూబ్ ఖాన్ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

**హైదరాబాద్,జూన్25**( వెలుతురు ):
తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷-లబెయిర్ తెలిపారు.

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

**న్యూఢిల్లీ,జూన్25**( వెలుతురు):
హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## తెలంగాణలో విద్యావ్యవస్థ మరింత పటిష్టం

పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంధ్బంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

## అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

**న్యూఢిల్లీ,జూన్25**( వెలుతురు):
భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు. శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఒ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్క్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ -టి-11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది. శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్షచరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ ఎస్ ) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయపౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్ -4 మిషన్లో భాగంగా ఎ÷-లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్ -9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్ప్లొగ్రాన్ ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్-9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య,పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు,ఫాల్కన్ -9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది. స్పెస్ ఎక్స్, ఆక్సియమ్, నాసా, ఇస్రో నిపుణులు లోపలన్నింటినీ విజయవంతంగా చక్కదిద్దారు. ఎట్టకేలకు బుధవారంనాడు విజయవంతంగా ప్రయోగం జరిగింది. అంతరిక్ష ప్రయాణంలో విఘ్నాలు ఓ భాగం, మిషన్ ఆలస్యం అయినా యాక్స్-4 సిబ్బంది ఉత్సాహంగా అంతరిక్ష కేంద్రానికి సురక్షితమైన,విజయవంతమైన ప్రయాణంకోసం ఎదురు చూశారని మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ తెలిపారు. ఎఎక్స్ ? సిబ్బందితో డ్రాగన్ అంతరిక్ష నౌక ప్రస్తుతం భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కలిసేందుకు నిర్దేశిరచిన భూ కక్ష్యలో తిరుగుతోంది. మిశన్ పైలట్ అయిన శుక్లా అంతరిక్ష కేంద్రానికి సాగుతున్న ప్రయాణాన్ని పరిశీలిస్తారు. గతంలో మిగ్ -21, మిగ్ -29, డోర్నియర్, ఎఎన్- 32, సుఖోయ్ -30వంటి పలు విమానాల టెస్ట్ పైలెట్ అయిన శుక్లా డ్రాగాన్ అంతరిక్ష నౌక పైలట్ గా కీలకపాత్ర వహిస్తున్నారు. భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాను ఆయన అంతరిక్ష సహచరులు షుక్స్ అని వ్యవహరిస్తారు. శుక్లాతో పాటు ఎఎక్స్- 4 మిషన్ కు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్. అంతరిక్షంలో 675 రోజులు గడిపిన అనుభవజ్ఞుడు ఉన్నారు. మిగతా ఇద్దరు మిశన్ నిపుణులు పోలెండ్ కు చెందిన సవోస్జ ఉజ్నాన్స్కి, హంగేరికి చెందిన డిబోర్ కాపు. డ్రాగన్ మిషన్లు 1,000 కంటే ఎక్కువ సైన్స్, పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాన్షు శుక్లా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఏడు అత్యాధునిక ప్రయోగాలను నిర్వహిస్తారు. సుక్ష్మ గురుత్వాకర్షణ( మైక్రో గ్రావిటీలో) జీవశాస్త్రం, ఆహారం, వైద్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తారు.

## నేటినుంచి నగరంలో బోనాల సందడి

రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంబిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు.

చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ దడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

## చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు

కేంద్రంలో అధికారంలో ఉన్నంత కాలం రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కాంగ్రెస్ కూలదోసింది. 1947 నుంచి 2014 వరకు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కాంగ్రెస్ ఏకంగా 90 సార్లు ఆర్టికల్ 356ను దుర్వినియోగం చేసింది. అబద్ధాలను ప్రజల్లోకి ప్రచారం చేయడం, ఎన్నికల యంత్రాంగంపై నిరాధార ఆరోపణలు, మైనారిటీల బుజ్జగింపు, ఓటుబ్యాంకు రాజకీయాలు, విభజన రాజకీయాలు, ఎన్నికల హింస, ఓటర్లను ప్రలోభ పెట్టడం, రాజ్యాంగం దాని సూత్రాల పట్ల గౌరవం లేకపోవడం వంటివి కాంగ్రెస్ లక్షణాలు
బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని తారుమారు చేస్తుందని, రిజర్వేషన్లను నాశనం చేస్తుందని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లను బీజేపీ రద్దు చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేసి ఓట్లు పొందాలని చూసిన కాంగ్రెస్ కు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పినా ఆ పార్టీ నేతలు మారలేదు. ఈ విషయంలో రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరాగాంధీని మించి పోయారు. భారతదేశాన్ని అస్థిరపరచడంలో, బలహీనపరచడంలో విదేశీ శక్తుల పాత్ర ఉందనే సాకుతో అధికారాన్ని నిలుపుకునేందుకు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధిస్తే... అధికారం కోసం ఆయన మనవడు రాహుల్ గాంధీ వివిధ దేశాల్లో పర్యటిస్తూ 'ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉంది' అనే ముసుగులో భారత్ లో పాశ్చాత్య దేశాల జోక్యం అవసరమంటూ నిస్సిగ్గుగా వేడుకుని దేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు యత్నించారు.
ఇకనైనా కాంగ్రెస్ కుటిల రాజకీయాలను, చీకటి ఒప్పందాలను వీడి ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడాలి. పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాసమస్యలపై అర్ధవంతంగా చర్చ జరిగేందుకు సహకరించాలి. వాటికి పరిష్కార మార్గాలను సూచించాలని కోరుతున్నా.

# స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరపున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులుపడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి' అని కోరారు. ప్రభుత్వం తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరపున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. ప్రక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.

## నేడు అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన

గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు ఉప ముఖ్యమంత్రి చేరుకోనున్నారు. 9.35 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డుమార్గాన బయలుదేరి 10 గంటలకు రాజమండ్రి పుష్కరఘాట్‌కు వెళ్తారు. 10 గంటల నుంచి 11 గంటల వరకు పుష్కరఘాట్ వద్ద కేంద్రమంత్రి షెకావత్‌తో కలిసి డిప్యూటీ సీఎం అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ శంకుస్థాపనలో పాలుపంచుకుంటారు. 11.30 గంటల నుంచి 12.20 వరకు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం బొమ్మూరులో రీజనల్ సైన్స్ సెంటర్‌ని కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. 2.40 గంటల నుంచి 13.10 గంటల వరకు రాజానగరం నియోజకవర్గం, దివాన్ చెరువులో పారెస్ట్ అకాడమీ శంకుస్థాపనలో పవన్ కల్యాణ్ పాల్గొంటారు. 1.30 గంటల నుంచి 2.30 వరకు రాజమండ్రిలోని హోటల్ మంజీరాలో ఆయన బస చేయనున్నారు. 2.30 గంటలకు రాజమండ్రి హోటల్ మంజీరా నుంచి బయలుదేరి 2.50కి రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు డిప్యూటీ సీఎం చేరుకోనున్నారు. 2.55 గంటలకు రాజమండ్రి ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి 3.50కి బేగంపేట ఎయిర్‌పోర్టుకి పవన్ కల్యాణ్ చేరుకోనున్నారు.

## నేడు గుంటూరులో సిఎం చంద్రబాబు పర్యటన

**గుంటూరు,జూన్ 25**( వెలుతురు):
గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు. సీఎం పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి బుధవారం పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 26, 27వ తేదీల్లో గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 26వ తేదీన యాంటీ నార్కోటిక్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వెల్లడించారు. శ్రీ కన్వెన్షన్‌లో యువత, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వినియోగంపై జరిగే నష్టాల గురించి సమావేశం జరుగుతుందని తెలిపారు. రేపు (గురువారం) ఫీవర్ ఆస్పత్రి నుంచి చిల్డ్రన్స్ సెంటర్ వరకు యాంటీ నార్కోటిక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన సందర్భంగా అధికారులు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సీఎం పర్యటన నేపథ్యంలో నగరంలో పోలీసులు పలు ఆంక్షలు విధించారు.

## భారత్ ఆయుధ సంపత్తి పెరుగుతోంది

**ఇస్లామాబాద్,జూన్ 25**( వెలుతురు):
భారతదేశం మరోసారి పాకిస్థాన్‌పై దాడి చేయవచ్చని నేషనల్ అసెంబ్లీలో పాక్ విపక్ష నేత ఒమర్ అయూబ్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఇటీవల ఆయుధాలను అభివృద్ధి చేసుకుంటూ వెళు తుండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా మిలటరీ సామర్థ్యంతో పోల్చుకుంటే పాక్ చాలా వెనకబడిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ నాయకత్వంపై విమర్శలు గుప్పించారు. రక్షణ సామర్థ్యాన్ని భారతదేశం విస్తరించుకుంటూ పోతోందని, ఇందువల్ల పాకిస్థాన్ జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడవచ్చని హెచ్చరించారు. భారతదేశం అధునాతన ఆయుధాలు, మందుగుండు సామగ్రిపై దూకుడుగా పెట్టుబడులు పెడుతూ దేశ రక్షణ సామర్థ్యాన్ని అసాధారణ స్థాయికి తీసుకువెళ్తోందని పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేత ఒమర్ అయూబ్ అన్నారు. ఇదే వేగంతో వ్యవహరించడంలో పాకిస్థాన్ విఫలమవుతోందని, ఇందువల్ల వ్యూహాత్మక అసమతుల్యత కనిపిస్తోందని అన్నారు. భారతదేశ మోడ్రనైజేషన్ డ్రైవ్‌తో పోల్చినప్పుడు పాక్ ఎక్కడా కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండియా తమ రక్షణ బ్జడెట్‌ను పెంచుకుంటూ పోతోందని, మిలటరీ ప్రొక్యూర్‌మెంట్ వేగంగా సాగుతుండటం ఇస్లామాబాద్‌లోని పాలసీమేకర్లకు ఆందోళన కలిగిస్తోందని అయూబ్ అన్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందుల్లో పడటం, సరిహద్దు ప్రాంతీయ అస్థిరత నేపథ్యంలో ఈ ఆందోళనలను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం దేశ భద్రతా అవసరాలను పట్టించుకునే బదులు బుజ్జగింపు దౌత్యానికి పాల్పడుతోందని విమర్శించారు.

https://epaper.velthuru.com



వెలుతురు

## బూర్గంపాడు ఘటనలో నివేదిక కోరాం

- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- సురేఖతో ఫోన్ లో ఘటన వివరాలు తెలుసుకున్న మంత్రి సీతక్క



**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని ఇరవెండి ఫారెస్ట్ బీట్లో లోని కొసగుంపు వలస ఆదివాసీ గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న ఘటనపై తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందించారు. ఫారెస్ట్ భూమికి కందకాలు తవ్వేందుకు వెళ్లిన జేసీబీని కొసగుంపుకు చెందిన వలస ఆదివాసీ మహిళలు అడ్డుకున్న నేపథ్యంలో చోటు చేసుకున్న ఘర్షణ విషయంలో మంత్రి సురేఖ, జిల్లా అటవీ అధికారులను, జిల్లా ఉన్నతాధికారులను నివేదిక కోరుతానని చెప్పారు. ఈ మేరకు మంత్రి సురేఖ మీడియాకి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కందకాలు తవ్వకుండా జేసీబీకి అడ్డుగా మహిళలు బైఠాయించగా, ఫారెస్ట్ అధికారులు మహిళలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వలస ఆదివాసీ మహిళలకు, ఫారెస్ట్ అధికారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నదని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కాగా, ఇదే విషయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క కూడా మంత్రి సురేఖతో ప్రత్యేకంగా ఫోన్ లో మాట్లాడారు. నివేదిక వచ్చిన తర్వాత తదనుగుణంగా ముందుకు వెళదామని అటవీ మంత్రి సురేఖ, సీతక్కకు హామీనిచ్చారు.

## రాష్ట్ర ప్రజలకు ఆషాఢ మాసం బోనాలు ప్రారంభోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు

### - మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**
ఆషాఢ మాసం సందర్భంగా నేటి నుండి బోనాల పండుగ ఉత్సవాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా జంట నగర ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. నేడు గోల్కొండ జగదాంబ ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనం ప్రారంభమై నెల రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని భక్తిశ్రద్ధలతో నగర ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆ అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు , పాడి పంటలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. జంట నగరాల్లో ప్రధాన దేవాలయాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తున్నారని బోనాల కోసం ప్రభుత్వం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తుందని వెల్లడించారు. బోనాల పండుగ ఉత్సవాల కోసం ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు కేటాయించిందని వెల్లడించారు. ఆ తల్లి ఆశీర్వాదంతో భక్తులు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

### ఎమర్జెన్సీలో సాగర్ జి జైలు జీవితం గడిపిన సోమయ్యకు పరామర్శ...



**కరీంనగర్ వెలుతురు జూన్ 25:**
ఎమర్జెన్సీ లో సాగర్ జీ పాటు జైలు కు వెళ్లిన సోమయ్య ని మెహెర్ నగర్ లోని తన నివాసగృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా సాగర్ జి రాసిన "ఉనికి" అనే పుస్తకాన్ని బహుకరించారు. సాగర్ జీ వెంట బీజేపీ సీనియర్ నాయకులు బాస సత్యనారాయణ రావు, బేతి మహేందర్ రెడ్డి లు ఉన్నారు.

## భారత చరిత్రలో ప్రధాని ఇందిరా గాంధీ హయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ చీకటి దశగా మిగిలిపోతుంది

### - ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 25:**
భారత చరిత్రలో ప్రధాని ఇందిరా గాంధీ హయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీ చీకటి దశగా మిగిలిపోతుందని ఎమ్మెల్సీ అంజి రెడ్డి, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు అన్నారు, సంవిదాన్ హత్య దివాస్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు, అప్పటి ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం కార్యక్రమ అతిథులు మాట్లాడుతూ... అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ ధోరణిని ప్రదర్శిస్తూ దేశంపై ఎమర్జెన్సీని విధించడం ద్వారా ప్రజాస్వామ్య ఆత్మను గొంతు నులిమి చంపేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మానందం వేణుగోపాల్. గంగారెడ్డి మరియు చంద్ర విజయ్. సంతోష్ రెడ్డి మాధవరావు చిలుకూరి జ్యోతి రెడ్డి ఆకుల ప్రవీణ్ మండలాధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి, చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25...

- అధికారం నిలుపుకునేందుకు దేశంలో ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీ...
- చీకటి నిర్ణయం 21 నెలల పాటు దేశ ప్రజల పాలిట శాపమైంది.
- ఎమర్జెన్సీ.. రాజ్యాంగ హత్య దినం కు 50 ఏళ్లు...
- రాజ్యాంగాన్ని రాజకీయ స్వార్థం కోసం వాడుకున్నారు.. ఎన్నో సవరణలు చేశారు.. సెక్యులరిజం ను తెచ్చారు..
- 370 ఆర్టికల్ రద్దవుతుందని కలలో కూడా ఎవరు ఊహించలేదు..
- నేటి కరీంనగర్ జిల్లా .. ఒకప్పటి ఎలగందుల జిల్లా ....
- ఇకపై ఏదైనా ఉద్యమం తలపెట్టిన ముందుండి నడిపిస్తా....
- సదస్సులో మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు వ్యాఖ్యలు.....



**కరీంనగర్ వెలుతురు జూన్ 25:**
స్వతంత్ర భారతదేశ చరిత్రలో దేశం ఎప్పుడు మరిచిపోలేని రోజు, ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేసి చీకటి అధ్యాయానికి తెరలేపిన రోజు 1975 జూన్ 25 అని, అధికారాన్ని కాపాడుకునేందుకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ జూన్ 25 న ఎమర్జెన్సీ విధించిందని , ఆమె తీసుకున్న చీకటి నిర్ణయం ఏకంగా 21 నెలలపాటు దేశ ప్రజలకు శాపమైందని మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్లోని స్థానిక ఈ ఎన్ గార్డెన్స్ లో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం సదస్సు జరిగింది. ఇట్టి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ అంటే ఇరవై ఒక్క నెలల నిర్బంధం మాత్రమే కాదు, నిర్బంధపు పిడికిలిలో కొన్ని తరాలవరకూ వినిపించే మనోరోదన ఉందని తెలిపారు..ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ చేదు జ్ఞాపకాలు, వెంటాడే పీడ కలలను గుర్తు చేసుకోవాల్సిన సమయమి దన్నారు. ఇందిరా గాంధీకి పోటీగా నిలబడి ఓడిపోయిన ప్రతిపక్ష అభ్యర్థి రాజ్ నారాయన్ 1975 లో అలహాబాద్ కోర్టులో కేసు దాఖలు చేశారని తెలిపారు. ఈ కేసు విషయంలో భారత ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జగన్మోహన్ లాల్ సిన్హా ఆమెను పదవి నుంచి దిగిపోవాలని ఆదేశించి, ఎన్నికల్లో పాల్గొనకుండా ఆరేళ్లపాటు నిషేధం విధించారని , ఆ తీర్పును జీర్ణించుకోలేకనే ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి , ఎమర్జెన్సీ విధించిందని తెలిపారు. ఎమర్జెన్సీ కారణంగా వాక్ స్వాతంత్రం తో పాటు ప్రజల రాజ్యాంగపరమైన హక్కులన్నీ రద్దయ్యాయని పేర్కొన్నారు. మీడియాపై కనివిని ఎరగని రీతిలో పూర్తిస్థాయి ఆంక్షలు కొనసాగాయని తెలిపారు. అనుమానం వస్తే చాలు ఎంతటి వారైనా ముందస్తు నిర్బంధంలోకి తీసుకోవడం పరిపాటిగా మారిందని, విపక్ష నేతలు అందరిని జైలు పాలు చేశారని వివరించారు. ప్రధానంగా ఎమర్జెన్సీ కాలంలో మీడియాపై ఇందిరా సర్కారు, ఆమె తనయుడు సంజయ్ గాంధీ ఉక్కు పాదం మోపారని, అందుకోసం ప్రివెన్షన్ ఆఫ్ పబ్లికేషన్ ఆఫ్ అబ్జక్షనబుల్ మేటర్ పేరుతో చట్టమే తెచ్చారన్నారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్స్ , మెయింటెనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్ (మీసా ) వంటి చట్టాలతో ఎవరినైనా, ఎంతటి వారైనా కటకటాల్లోకి నెట్టారన్నారు. న్యాయ వ్యవస్థ హక్కులకు కూడా కోతపడిందని , విపక్ష నేతలను అరెస్టు చేయాలంటూ జారీ చేసే కార్య నిర్వాహక ఉత్తర్వులను న్యాయస్థానాలు సమీక్షించకుండా వాటి అధికారాలకు కత్తెర వేసి దుర్మార్గంగా వ్యవహరించారని పేర్కొన్నారు. జనాభా పెరుగుదల అడ్డుకట్ట వేసేందుకు దేశవ్యాప్తంగా లక్షలాదిమందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించారనితెలిపారు. అత్యాచారాలకి ఎమర్జెన్సీ కేరాఫ్ అయిందంటే అతిశయోక్తి కాదని, అత్యవసర పరిస్థితి అంటే అక్షరాలా పోలీసు రాజ్యమేన్నారు. 50 ఏళ్ల కిందట దేశంలో రాజ్యాంగ హత్య జరిగిందని, ఎమర్జెన్సీ కాలం నాటి అరాచకాలు జాబితా చిన్నదేమీ కాదని ఆయన ఈ సందర్భంగా అన్నారు. రాజ్యాంగాన్ని ఇందిరా కాంగ్రెస్ స్వార్థం కోసం వాడుకుందని , రాజ్యాంగంలో సవరణలు తీసుకువచ్చారని , లేని సెక్యులరిజంను రాజ్యాంగంలో కి చొప్పించారన్నారు. రాజ్యాంగాన్ని సదుద్దేశంతో వినియోగించినప్పుడే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. దేశంలో 370 ఆర్టికల్ రద్దవుతుందని ఎవరు కూడా కలలో కూడా ఉంచలేదని తెలిపారు. అలాంటిది మోడీ ప్రభుత్వం చేసిందని , ఇది గొప్ప విషయం అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, దేశానికి అవసరమైన ఎన్నో ముఖ్యమైన అంశాలు కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం అధికారికంగా జరగాలన్నారు. నేటి కరీంనగర్ జిల్లా ఒకప్పటి ఎలగందుల జిల్లా పేరుపై ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇకపై ఏ ఉద్యమాన్ని చేపట్టిన తనకు బాధ్యతనిస్తే ముందుండి నడిపిస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి , మాజీ జిల్లా అధ్యక్షుడు భాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం గురించి ఈ సందర్భంగా మాట్లాడారు. సదస్సు అనంతరం ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి, జైలు లో గడిపిన కరీంనగర్ ప్రముఖులను సన్మానించారు. ఈ సదస్సులోబిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు భాష, కరీంనగర్ మాజీ



మేయర్ సునీల్ రావు, డి శంకర్, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకుడు కన్నెబోయిన ఓదెలు, డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు గుర్రాల వెంకట్ రెడ్డి ఎర్రబెల్లి సంపత్ రావు, దుర్సేటి సంపత్, గుజ్జ శ్రీనివాస్ రావు, దూలం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జంట నగరాల బోనాల నిర్వహణకు 20 కోట్ల నిధులు జారీ

- రూ. 20 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వర్యులకి ప్రత్యేక ధన్యవాదాలు.
- తెలంగాణ బోనాలు, సాహితీ ప్రస్తావన కు ఎంతో ప్రాముఖ్యత ఉంది
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**
తెలంగాణ లో అత్యంత అంగ రంగ వైభవంగా హైదరాబాద్ జిల్లా జిహెచ్ఎంసి పరిధిలో గల దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 20 కోట్ల రూపాయలను 2783 దేవాలయాలకు వివిధ కార్యక్రమాలు నిర్వహణకై చెక్కుల రూపంలో నిధులు జారీ చేయడం జరిగిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్లు అందించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆషాఢ మాసంలో ముందుగా నగరంలో గోల్గొండ బోనాలు జూన్ 26న, జూలై 1,2 తేదీలలో బల్కంపేట ఎల్లమ్మ బోనాలు, జూలై 13,14 తేదీలలో శ్రీ ఉజ్జయిని మహాకాళి దేవస్థానం నందు, జూలై 20 న లాల్ దర్వాజా బోనాలు అలాగే జూలై 23 న చార్మినార్ భాగ్యలక్ష్మి బోనాలు అలాగే మిగిలిన దేవాలయాల కూడా బోనాల ఉత్సవాలు వైభవంగా జరుగుతాయని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయానికి, నిర్దిష్ట విధి విధానాల చట్రానికి అతీతంగా ఉండే మాతృదేవతారాధన, గ్రామీణ దేవతారాధన లోంచి పుట్టిన బోనాలు క్రమక్రమంగా సాంప్రదాయంగా ఏర్పడటం ఒక విశేషం అని ఈ పరిణామ క్రమంలో హైదరాబాద్ జంట నగరాల్లో శతాబ్ద కాలం నుంచి జరుగుతున్న ఈ బోనాల పండుగ మరెన్నో సామాజిక,నిర్మాణాత్మక పరిణామాలను కూడా చెప్పకనే చెబుతుందని అన్నారు. మొదట్లో పల్లెలకు, గ్రామాలకు సంబంధించిన ఉత్సవ విశేషంగా బోనాల పండుగ ఉండేదని ఇప్పుడు హైదరాబాద్ నగరం కి విస్తరించి మహానగరంగా ఎదిగిన తర్వాత కూడా అనాదికాలపు గ్రామీణ జీవన సంస్కృతికి ఇంత ఆదరణ, ఆచరణ ఉండటం భారతీయ జీవన విధానంలోని వైవిధ్యతకు, తెలంగాణ ప్రజల్లో ఉండే మట్టి మానవ సంబంధాల పరస్పర ప్రభావానికి అచ్చమైన ఉదాహరణలుగా బోనాలు చెప్పుకోవచ్చు అని మంత్రి తెలిపారు. స్త్రీలను శక్తి రూపాలుగా ఆరాధించే విధానం 12 వ దశాబ్ద కాలం నాటికే తెలంగాణ ప్రాంతంలో బోనాలు సాహితీ ప్రస్తావన వ్యాప్తిలో ఉందని మంత్రి తెలిపారు బోనాల సందర్భంగా జిహెచ్ఎంసి పరిధిలో గల జంట నగరాల దేవాలయాల్లో ఊరేగింపు దశ గతంలో స్వాగతం, శోభయాత్ర, తొట్టెల ఊరేగింపు, పోతురాజుల వీరంగాలు , ఎదుర్కోలు అలాగే బోనాల సమర్పణలో అమ్మవారి గుడి దగ్గరికి బోనాలు సమర్పించడం, ముక్కులు తీర్చుకోవడం బోనాలు పంచటం,జరుగుతుందని అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ, కళ్యాణ మహోత్సవం, బోనాలు ఎత్తే కార్యక్రమం, రంగం నిర్వహణ, అంబారి ఊరేగింపు కార్యక్రమం, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు తదితర కార్యక్రమాలకు నిధులు జారీ చేయడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు.

## కుమ్మరి కుండ తయారు చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

***కుల వృత్తుల వస్తూ ప్రదర్శనశాల లో 30 స్టాల్ ల ఏర్పాటు..***

***పూసల కుల వృత్తి వస్తువులు ఉన్న బుట్ట తలపై ఎత్తుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్***













**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**
బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద %ష్ట్రఎఘ% గ్రౌండ్ బీసీ కుల వృత్తుల వస్తూ ప్రదర్శనశాల ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్ , బలమురి వెంకట్ ,అమీర్ అలీఖాన్,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ సభ్యులు ,కార్పొరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్ గౌడ్,శివ సేన రెడ్డి ,నాగుల సత్యనారాయణ, మెట్టు సాయి కుమార్,వీరయ్య , జ్ఞానేశ్వర్ , బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి,హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన.. కుల వృత్తుల వస్తూ ప్రదర్శనశాల లో 30 స్టాల్ ల ఏర్పాటు.. కుమ్మరి కుండ తయారు చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క.. పూసల కుల వృత్తి వస్తువులు ఉన్న బుట్ట తలపై ఎత్తుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతి వృత్తులు వాటి ఉపయోగాలు మట్టి కుండలు, కప్స్, బాటిల్స్, మేధర బుట్టలు , చేనేత వస్త్రాలు, పూసల వస్తువులు,రాగి పాత్రలు, ఐరన్ గొడ్డళ్లు ,కత్తులు, తదితర స్టాల్ లను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి ఆషాఢ మాసంలో బోనాల సందర్భంగా ఉత్సవాలు జరుపుకునే సమయంలో అన్ని కుల వృత్తుల సహకారం ఉంటుంది.. బోనం నుండి మొదలు ప్రతి వస్తువు కుల వృత్తుల పై ఆధారపడి ఉంటుంది కుల వృత్తులను ప్రోత్సహించడం ద్వారా ఆ వృత్తుల అంతరించిపోకుండా వారికి ఆర్థికంగా అండగా ఉండే విధంగా ఉంటుంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి బలహీన వర్గాలను కాపాడాలి వారికి అండగా ఈ ప్రభుత్వం ఉంటుందని తెలిపారు బట్టి విక్రమార్క గారి ఆలోచన,బలహీన వర్గాల మంత్రులు వాకిటి శ్రీహరి,కొండా సురేఖ ల ప్రోత్సాహం మేరకు చేతి వృత్తుల మేళా ఏర్పాటు చేయడం జరిగింది హైదరాబాద్ నగరంలో బోనాల సందర్భంగా మట్టి కుండల తో పాటు బోనం జరిగే సందర్భంలో వాడే అన్ని వస్తువులు ఉప ముఖ్యమంత్రి గారిచేత ప్రారంభం చేయబడ్డాయి హైదరాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న మీరు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక వస్తువులు వాడిన అవి ఆరోగ్యానికి మంచివి కావు పండగల సందర్భాల్లో ప్రకృతి రీత్యాతరయరు చేయబడ్డ కుల వృత్తుల వస్తువుల వాడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి ఒకటి ఆరోగ్యం,రెండు కుల వృత్తుల ప్రోత్సాహం జరుగుతుంది కుల వృత్తుల వస్తువులను ప్రోత్సహించి కుల వృత్తులను కాపాడాలి..





# వెలుతురు ఎడిటోరియల్

https://epaper.velthuru.com


## సంపాదకీయం..

# అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జివిస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్థాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరిగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు. ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖిల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు. వీరంతా నిరంకుశంగానే దోచుకున్నారు. ఆ తరవాత స్వాతంత్రం ఉద్యమం జరిగి, దేశం ముక్కలుగా విభజించబడిన తరవాత దోపిడీ కొత్త రూపంలో ప్రవేశించింది. ఆనాడు రాజులు రాజ్యమేలితే ఇప్పుడు కుటుంబాలు రాజ్యమేలుతున్నాయి. నెహ్రూ వారసత్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ నేతలు నిత్యం స్మరిస్తూనే ఉంటారు. వందలాది ప్రతిపక్ష నేతలను, వేలమంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు ఎమర్జెన్సీ పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్ర తకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. ఎమర్జెన్సీ ప్రకటించి ఇవన్నీ చేసిన ఇందిరనే మళ్లీ ప్రజలు ఎన్నుకున్నారు. ఆమె తనయుడినే మళ్లీ ప్రధానిగా ఎన్నుకున్నారు. ఇప్పుడు ఆయన తనయుడు రాహుల్ ప్రధాని కావాలంటూ కోసం శపథం తీసుకున్నారు. ప్రజలకు విద్య, వైద్యం అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా చేస్తున్న పాలన కారణంగా ప్రజలు చైతన్యం కావడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాల్లో ప్రజలు ఓడిపోతున్నారు. ప్రజాస్వామ్యం ముసుగులో నిరంకుశ నేతలు రాజ్యమేలు తున్నారు. యాభై సంవత్సరాల క్రితం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన అత్యయిక స్థితి నేటి తరానికి చరిత్ర. దీనిగురించి తెలుసుకోవాల్సిందే. నేడు జరుగుతున్న పాలనా తీరును కూడా చర్చించాలి. నిజానికి ఆనాడు జనతా పార్టీ విజయం అత్యయిక స్థితికి ముగింపు పలికింది. ప్రజాస్వామ్య విలువలు గెలిచాయి. ఆ చీకటి కాలం నుంచి మనం నేర్చుకున్న పాఠాలను భారతదేశ ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి. ఇది రాజకీయ నాయకుల వల్ల కాదని తేలిపోయింది. ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడ టానికి, పౌర స్వేచ్ఛను రక్షించడానికి, అధికార సమతౌల్యం ఉండేలా పటిష్ఠమైన వ్యవస్థ మనగలగడానికి ప్రజలు గట్టిగా నిలబడాలి. అప్పుడే మనమంతా స్వేచ్ఛగా బతకగలం. పాలకులు కూడా ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయగలరు. ఎమర్జీన్సీని వ్యతిరేకిస్తూనే, రాజకీయ నేతల అప్రకటిత ఎమెర్జెన్సీ కార్యక్రమాలను నిదీయాలి. అప్పుడే దేశానికి మంచిరోజులు వస్తాయని గుర్తించాలి.

# ఎమర్జెన్సీ బాధలు అనుభవాలపై పుస్తకం

- ఎక్స్ వేదికగా వెల్లడించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,జూన్25( వెలుతురు):** దేశంలో ఎమర్జెన్సీ విధించి జూన్ 25తో 50 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆనాడు ఎదురైన పరిస్థితులు, ఇబ్బందులపై 'ది ఎఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ప్రత్యేక పుస్తకాన్ని తీసుకొస్తున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ ద్వారా మోడీ వెల్లడించారు. అత్యవసర పరిస్థితి అమల్లో ఉన్నప్పుడు తాను ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్నట్లు తెలిపారు. ఆ సమయంలో తన ప్రయాణం ఎలా సాగిందో డైరీలో ఉందని చెప్పుకొచ్చారు. ఎమర్జెన్సీ కాలంలో చాలామందికి అనుభవాలు ఉన్నాయని.. ఎన్నో కుటుంబాలు బాధపడ్డాయని గుర్తుచేశారు. ఆనాటి పరిస్థితుల్ని యువతకు అవగాహన కల్పించాలని కోరారు.



చీకటి రోజులను సోషల్ మీడియా ద్వారా పంచుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో 1975 నుంచి 1977 వరకు చీకటి రోజులుగా మోడీ అభివర్ణించారు. ఆనాటి పరిస్థితులపై మోడీ తొలి రాజకీయ జీవితంపై బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ 'ది ఎమర్జెన్సీ డైరీస్-ఇయర్స్ దట్ ఫోర్జ్డ్ ఎ లీడర్' పేరుతో కొత్త పుస్తకాన్ని ఆవిష్కరించింది. మోడీ వ్యక్తిగత జీవితం..రాజకీయ ప్రస్థానం..రాజకీయ నిరంకుశత్వాన్ని ప్రతిఘటించడం లో.. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో మోడీ పాత్ర ఏంటన్న విషయాలు ఈ పుస్తకంలో పొందిపరిచారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయంలో ఎమర్జెన్సీని ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా మోడీ ఎలా ఎదుర్కొన్నారో.. వాటి గురించి వివరణాత్మకంగా పుస్తకంలో ఉన్నాయని బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ వెల్లడించింది. ఇక మోడీతో సన్నిహితంగా మెలిగిన వ్యక్తుల అభిప్రాయాలను కూడా ఇందులో పొందిపరిచారు. దేశంలో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి గురించి ఇలా పుస్తకం ముద్రించడం మొదటి ప్రయత్నంగా పేర్కొంది.

# స్వతంత్ర భారత చరిత్రలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం

- **అప్పటి కాంగ్రెస్ అధికార దాహానికి నిదర్శనం**
- **జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి,జూన్25( వెలుతురు):** 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయాలలో ఒకటని.. ఇది కేవలం ఒక రాజకీయ సంఘటన కాదు.. ఇది రాజ్యాంగానికి ప్రత్యక్ష ద్రోహమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం.. అప్పటి కాంగ్రెస్ నాయకత్వం అధికార దాహానికి చిహ్నమని అన్నారు. పత్రికలను అణచివేశారని, ప్రతిపక్షాల గొంతు నొక్కివేశారని, ప్రాథమిక హక్కులను నిలిపివేశారని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్.కె.అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్, మొరార్జీ దేశాయ్ వంటి గొప్ప నాయకులు అనేక మంది ప్రజాస్వామ్య రక్షణ కోసం నిలబడి జైలు పాలయ్యారని పవన్ కల్యాణ అన్నారు. ఈ రాజ్యాంగ ద్రోహానికి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియంతృత్వానికి వ్యతిరేకంగా నిర్భయంగా నిలబడి మన ప్రజాస్వామ్య గౌరవాన్ని నిలబెట్టిన వారి త్యాగాలను గుర్తు చేసుకోవడానికి 'సంవిధాన్ హత్య దివస్'ను పాటిస్తామని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుడు చేసిన



త్యాగాలను, వారి గొంతులను అణచివేసిన లక్షలాది మంది వేదనను గుర్తుచేసుకుం దామన్నారు. నేటికీ, రాజకీయాల పేరుతో మన రాజ్యాంగాన్ని రాజీ చేసే ఏ ప్రయత్నానికైనా దూరంగా ఉండాలని పవన్ కల్యాణ్ అన్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని (ఎమ్జ్గ÷న్సీ) విధించారు. ఆమె తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. ప్రజాస్వామ్యవాదుల్లో ఆందోళనలు రేకెత్తించింది. భారతదేశం వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైంది. రాజకీయ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరి జీవితాలలో అది చేదు సమయం. ప్రతిపక్ష నాయకులను అణచివేయడమే లక్ష్యంగా ఇందిరాగాంధీ యంత్రాంగం పనిచేసింది. వందలాది ప్రతిపక్ష నేతలను, వేల మంది కార్యకర్తలను కారాగారాల్లో నిర్బంధించింది. పౌరహక్కులకు, ప్రాథమిక హక్కులకు పాతరేసింది. భావప్రకటన స్వేచ్ఛను, వాక్ స్వాతంత్ర్యాన్ని హరించివేసింది. శాంతియుతంగా నిరసనలు తెలియజేయడానికి కూడా ఎక్కడా ఎవరూ గుమిగూడడానికి వీల్లేకుండా చేసింది. పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసింది. సెన్సార్‌షిప్ విధించింది. ఆఖరుకు న్యాయవ్యవస్థ స్వతంత్రతకు కూడా క్లళెం వేయడానికి ప్రయత్నించింది. చెప్పినట్లు నడచుకునే న్యాయమూర్తులను, సీనియారిటీని కాదని ఎంచుకుంది. ఇవన్నీ మునుపెన్నడూ లేని నిరంకుశ చర్యలు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా పరిణమించే ఒక ప్రమాదకర ధోరణికి ఇందిరాగాంధీ మార్గం వేశారని గుర్తు చేశారు.

# హస్తకళలపై సావనీర్ డిజైన్ పోటీలు

- లేపాక్షి చైర్మన్ డా. పి.హరిప్రసాద్.

**విజయవాడ,జూన్25 ( వెలుతురు):** చేనేత హస్త కళాకారులు, కార్మికులు, డిజైన్స్, చేతిపనుల పట్ల మక్కువ కలిగి సృజనాత్మక అభిరుచి కలిగిన ఔత్సహికుల నుండి హస్తకళల పై సావనీర్ డిజైన్ పోటీలలో పాల్గొనేందుకు దరకాస్తులు కోరుతూ అవకాశం కల్పిస్తున్నట్లు ఆంధ్రప్రదశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సాంప్రదాయ హ్యాండీక్రాఫ్ట్‌లు, హ్యాండ్లూమ్స్‌లలో కొత్త సావనీర్ డిజైన్లను సృష్టించేందుకు జాతీయ డిజైన్ సంస్థ రాష్ట్ర స్థాయి డిజైన్ పోటీలను నిర్వహించన్నట్లు ఆయన తెలిపారు. 8 సంవత్సరాల వయస్సు పైబడి రాష్ట్రానికి చెందిన కళాకారులు, వీవర్స్, డిజైనర్లు, విద్యార్థులు ప్రజలు పోటీలలో పాల్గొన వచ్చునని తెలిపారు. హస్తకళలపై సామర్థ్యాన్ని పెంచడం, సాంప్రదాయ కళాకృతులు, ఆధునిక డిజైన్లను కలిపిన కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. హ్యాండీక్రాఫ్ట్‌కు




సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన కొండపల్లి బొమ్మలు, అనకాపల్లి జిల్లాకు చెందిన ఎటికొప్పాక బొమ్మలు, తిరుపతి జిల్లాకు చెందిన చెక్కతో చెక్కవేతనం, కృష్ణా జిల్లాకు చెందిన కళంకారి బ్లాక్ ప్రింట్స్, శ్రీసత్య సాయిజిల్లాకు చెందిన చర్మపప్పేట్రీ అంశాలపై ధర్మవరం సిల్క్స్, ఉప్పాడ సిల్క్స్, వైస్ట్ కోట్స్, మంగళగిరి, బందర్, రాజమహేంద్రవరం, కృష్ణ, తూర్పు గోదావరి జిల్లాల హ్యాండ్లూమ్స్‌లపై పోటీలను నిర్వమిస్తున్నట్లు తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్స్ ఆంధప్రదేశ్ సావ్‌నీర్‌లలో న్యూమాటిక్, ఆటోమేషన్, కొత్త డిజైన్లను హ్యాండ్లూమ్స్‌లో పాల్స్, స్కార్ఫ్స్, టైస్, వైస్ట్ కోట్స్ వంటి ఉపయుక్త వస్తువులను పరిచడం చేయాలన్నదే పోటీల ప్రధాన ఉద్దేశమన్నారు. ÷రిళిటీలలో వివిధ విభాగాలకు చెందిన ముగ్గురు ఉత్తమ విజేతలకు నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని, హ్యాండీక్రాఫ్ట్స్, హ్యాండ్లూమ్స్‌లలో ఒక్కొక్క విభాగంలో ఐదుగురు మొత్తంగా పదిమందికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు, రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 10 వేల రూపాయలను పారితోషకంగా అందించడం జరుగుతుందన్నారు. జూలై 16వ తేదీ లోగా కొత్తగా సృష్టించిన సావనీర్ సమూనాలను రాష్ట్రంలోని సమీప లేపాక్షి, ఆప్కో షోరూమ్‌లలో సమర్పించాలన్నారు. పోటీల పక్రియను లేపాక్షి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం విశ్వ పర్యవేక్షిస్తారన్నారు.

# ఇరాన్ న్యూక్లియర్ వ్యవస్థను దెబ్బతీసాం

- **కావాలనే కొందరు దీనిని తక్కువ చేసే యత్నం**
- **అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వెల్లడి**

**వాషింగ్టన్,జూన్25( వెలుతురు):** ఇరాన్‌పై జరిగిన అమెరికా వైమానిక దాడులు ఆ దేశ న్యూక్లియర్ సౌకర్యాలను పూర్తిగా ధ్వంసం చేశాయని డొనాల్డ్ ట్రంప్ చెబుతున్నారు. కానీ పలు మీడియా నివేదికల నేపథ్యంలో ఇరాన్.. న్యూక్లియర్ కార్యక్రమాన్ని కొన్ని నెలలు మాత్రమే వాయిదా వేశాయని చెబుతున్నాయి. ఈ నివేదికలను ట్రంప్ నకిలీ వార్తలని తోసిపుచ్చారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఎ÷-లాట్‌ఫామ్‌లో ఒక పోస్ట్‌లో ఇలా పేర్కొన్నారు. ఈ వార్తలు ప్రచురించే సీఎన్‌ఎన్, న్యూయార్క్ టైమ్స్‌లు కలిసి ఈ చారిత్రక విజయవంతమైన సైనిక దాడిని చిన్నబుచ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఇరాన్‌లోని న్యూక్లియర్ సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ మీడియా సంస్థలు ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాయని ట్రంప్ తెలిపారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ కూడా ఈ నివేదికలను పూర్తిగా తప్పు అని తిరస్కరించారు. ఈ నివేదికలు ట్రంప్‌ను అవమానించేందుకు చేసిన ప్రయత్నమని ఆమె అన్నారు. 14 లక్షల కిలోల బాంబులను ఖచ్చితంగా లక్ష్యంపై వేస్తే ఏమవుతుందో అందరికీ తెలుసని అన్నారు. డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (ఆఎం) నివేదిక ప్రకారం, జూన్ 22న అమెరికా ఇరాన్‌లోని మూడు న్యూక్లియర్ కేంద్రాలైన ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌లపై దాడులు జరిపింది. అయితే



ఈ దాడుల్లో ఇరాన్ న్యూక్లియర్ ప్రధాన భాగాలను ధ్వంసం కాలేదని , కేవలం కొన్ని నెలల తర్వాత వాయిదా వేశారని ఈ నివేదిక చెబుతోంది. ఈ సౌకర్యాలకు నష్టం జరిగినప్పటికీ, ఇరాన్ న్యూక్లియర్ మౌలిక సౌకర్యాలు చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని తెలుస్తోంది. ఈ షయంపై సమాచారం ఇచ్చిన ఇద్దరు వ్యక్తులు, గుర్తింపు వెల్లడించకుండా, ఈ దాడులు ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ సౌకర్యాలకు నష్టం కలిగించినప్పటికీ, వాటిని పూర్తిగా ధ్వంసం చేయలేకపోయాయని చెప్పారు. ఇరాన్‌లోని అత్యంత సుసంపన్నమైన యురేనియం కొన్ని స్థలాల నుంచి దాడులకు ముందే తరలించబడి సురక్షితంగా ఉందని, సెంట్రిఫ్యూజ్‌లు కూడా చాలా వరకు సురక్షితంగా ఉన్నాయని వారు తెలిపారు. ఫోర్డోలోని లోతైన భూగర్భ యురేనియం శుద్ధి కర్మాగారం వద్ద ప్రవేశ ద్వారం కూలిపోయింది. మౌలిక సౌకర్యాలకు నష్టం జరిగింది. అయితే, భూగర్భంలోని ప్రధాన నిర్మాణాలు ధ్వంసం కాలేదని ఒక వ్యక్తి తెలిపారు. గతంలో జరిగిన అంచనాలు కూడా ఈ ఫలితాన్ని హెచ్చరించాయని ఆ వ్యక్తి చెప్పారు. ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఈ దాడులు పూర్తి విజయవంతమయ్యాయని చెప్పినప్పటికీ, డిఐఏ నివేదిక వారి వాదనలను ఖండిస్తోంది. ఈ దాడులు ఇరాన్ న్యూక్లియర్ కార్యక్రమాన్ని గణనీయంగా దెబ్బతీసినప్పటికీ, దానిని పూర్తిగా నాశనం చేయలేకపోయాయని నివేదిక స్పష్టం చేస్తోంది. ఇది అమెరికా, ఇజ్రాయెల్ నాయకుల వాదనలకు విరుద్ధంగా ఉంది. ఈ వివాదం ప్రస్తుతం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరింప చేస్తా...

- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జూన్ 25 వెలుతురు:**
ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఖాజా నగర్ కాలనీలో డ్రైనేజీ, రోడ్ల సంబంధించిన సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్, జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి బుధవారం కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. కాలనీలో పుడుకుపోయిన డ్రైనేజీ లైన్ ను జి.ఎచ్.ఎం.సి ఎయిర్ టెక్ యంత్రం సహాయంతో పూడికను తొలగింపు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ లోని డ్రైనేజ్ లైన్స్ కు సంబంధించి అవసరమైన బడ్జెట్ ప్రణాళికను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని చోట్ల పెండింగ్ ఉన్న సీసీ రోడ్లను కూడా నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, పోశెట్టిగౌడ్, కైసర్, నవాజ్ ఖాన్, రజఖ్, ఇమామ్, సలీమ్, మహమూద్, ఖాసిమ్, మహమ్మద్ అలీ, గాఫర్, సమ్మద్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మరియు శ్రీనివస్, సూపర్వైజర్ శివ, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళా మంత్రి కొండా సురేఖ ఎదుగుదలను చూసి ఓర్వలేని అగ్రవర్ణాల ప్రజా ప్రతినిధులు

- కొండ దంపతులపై ఇంత ఓర్వలేనితనం ఎందుకు, కొండ దంపతులకు బీసీ సమాజం అండగా ఉంటుంది.

- జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**
వరంగల్ జిల్లాకు చెందిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ ఆమె భర్త మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీ దంపతులపై అగ్రవర్ణాల ప్రజాప్రతినిధులు కొందరు వారి ఎదుగుదలను ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. అధికారం పదవి ఉన్నా లేకపోయినా తనను నమ్ముకున్న బడుగు బలహీన వర్గాల వారికి ఏ ఆపదొచ్చిన ఆదుకునే కొండ దంపతులపై అగ్రవర్ణాలకు చెందిన వారికి ఇంత ఓర్వలేనితనం దేనికని అన్నారు. కొండ దంపతులకు యావత్ బీసీ సమాజమంతా అండగా ఉంటుందని లింగంగౌడ్ అన్నారు.

## బీసీ చేతివృత్తుల వస్తువులను ప్రభుత్వం ప్రోత్సహించాలి.

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ చేతివృత్తుల వస్తువుల ప్రదర్శనను అమ్మకాలను హైదరాబాదులో ఏర్పాటు చేయడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం రోజున హైదరాబాద్ లో సచివాలయం దగ్గర అంబేద్కర్ విగ్రహం ప్రక్కన గ్రౌండ్ లో బీసీ చేతి వృత్తుల వస్తువుల ప్రదర్శనను మేదరి సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ తో కలిసి సందర్శించి కుల వృత్తుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకాలు అందించాలని లింగంగౌడ్ అన్నారు.

## టీచర్స్ తో వెళ్తున్న ఆటో లారీ డీ, ఆటో లో వెళ్తున్న 7 గురు మహిళ టీచర్స్ కి గాయాలు.

- ఇద్దరి పరిస్థితి విషమం, వీరందరూ కేజీబీవీ కి చెందిన టీచర్స్
- గాయపడ్డ వారిని రిమ్స్ లో పరామర్శించిన ఏమ్మెల్యే పాయల శంకర్

**అదిలాబాద్ జిల్లా వెలుతురు జూన్ 25:**
అదిలాబాద్ నుండి తలమడుగు మండలం , సాయి లింగీ గ్రామానికి టీచర్స్ తో వెళ్తున్న ఆటో లారీ డీ, ఆటో లో వెళ్తున్న 7 గురు మహిళ టీచర్స్ కి గాయాలు. ఇద్దరి పరిస్థితి విషమం, వీరందరూ కేజీబీవీ కి చెందిన టీచర్స్. క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రి కి తరలింపుగాయపడ్డ వారిని రిమ్స్ లో పరామర్శించిన ఏమ్మెల్యే పాయల శంకర్. మెరుగైన వైద్యం అందించాలని డైరెక్టర్ గారికి రైతులకు చెప్పడం జరిగింది





## శ్రామిక జనుల సంక్షేమమే...

# బోనాల పండుగ

### వరుణుడు కరుణించి ప్రకృతి పులకించి మొక్కులు తీర్చడం అనాది విశ్వాసాలకు



ఆధునిక శైలులను సొంతం చేసుకోని నేటికి ప్రజల గుండెల్లో శాశ్వతాక్షరాలుగా, అమ్మ దేవతలుగా వెలుగొందుతున్న తెలంగాణ బోనాలు.

ఆషాఢమాసం, శ్రావణమాసంలో నేల రోజుల పండుగ ఈ నెల 26 నుండి అమ్మలగన్న అమ్మ గోల్కొండ అమ్మ వారికి బోనం సమర్పణతో పండుగకు అంకురార్పణ జరగనున్నది. తెలంగాణ ప్రాంతానికే ఓ ప్రత్యేకత. ప్రజల జీవన సంస్కృతి అర్థమవ్వడానికి బోనాల పండుగ ఓ చక్కటి రాజమార్గం.

ఇంతకీ బోనం అంటే ఏమిటి? భోజనం అమ్మతల్లికి పెట్టె నైవేద్యం పేదలకు నిరంతరం బువ్వ దొరకాలని, పంటలు పండాలని, వానలు కురువాలని కొత్త నీళ్లతో వచ్చే రోగాల నుండి రక్షించాలని మొక్కులు తీర్చే పండుగ కరువొచ్చినా .. కాలమైన... చేనుకొచ్చిన పురుగు శెరిగిపోయంగ, బువ్వలేని తల్లి బోనమొండింది బోనాల పండుగ నా తెలంగాణ శివసత్తులాట నా తెలంగాణ" అన్న కవి వాక్కు

బోనం కుండ, కుండ అంటే? భూమి (జుఖతీస్త్ర) మట్టితత్త్వం శ్రమతత్వం ప్రతి జీవి కూడా పంచభూతాల్లోనే...కలిసిపోయే ప్రకృతి హెచ్చరిక. ఈ బోనాలు శ్రామికజనులు చేస్తారు. కుమ్మరోళ్ల ఇంటి నుండి కొత్త కుండ, సున్నం, జాజు, పట్టీలు, పసుపు, కుంకుమలు, బెల్లం బువ్వ, పచ్చిపులుసు నైవేద్యాన్ని బహు ఇష్టంతో నిష్టగా పూజించే పేద తల్లులు కష్టాలు కన్నీళ్లు దరిదాపుల్లోకి రాకుడదని అమాయక అవ్వలు అచరిస్తున్న ఓ తంతు. మొక్కార్తిలో బోనాలంటే ? మొగుళ్ళంటే సంబరాలు, ఈడోచ్చిన పిల్లలకు జోడు కుదరాలని, పాడిపంటలు కాపాడాలని అమ్మకు ముక్కు పోగులని, ఏడు దొంతుల తొట్టెలని మొక్క కుంటారు చెయ్యెత్తు కోడి పుంజులు కొమ్ములు తిరిగిన పొట్టేలు అమ్మకు ముడుపులు, బైండ్లోళ్ళ జమిడిక చప్పుళ్ళు, డబ్బుల మోతలు, పోతరాజులు, శివసత్తులు ఓ పెద్ద కొలహాలం ఎన్నడు కలవని ఆడబిడ్డలు బోనాలతో కలుస్తారు. ఊరూరా ముచ్చట్లు, ఆత్మీయ ఆలింగనాలు గుడిగోపురం లేని గావురాల తల్లికి శ్రామికజన పెద్దలైన కుమ్మరోళ్లు ముదురాజు వృత్తిదారులే... ఇక్కడ పూజారులు మద్యం, మాంసమే అమ్మకు ఇష్టంగా అరబోస్తారు.

తల్లికి మొక్కు అంటే? తల మీదకి బోనం ఎత్తుకోవడం, ఎత్తుకున్నమంటే? గుండెల మీదున్న బాధలు బరువును దించుకున్నట్లు సార సీసాలు కల్లు కుండలు బెల్లం సాక, యాపమండలు గుగ్గిలంపోగలు ధూప,దీప నైవేద్యాలు తొట్టెలు 'గుడి చుట్టూ' ఎడ్ల బండ్లు, ప్రదక్షిణలు, గావు పట్టడం అంటే? మేకను నోటితో కొరకడం, అమ్మకు పెట్టిన అన్నం అందరూ అనందంగా తినటం, బతుకులోని బాధలన్నీ ఇగ అమ్మకు చెప్పుకున్నాం అన్న ఒక భరోసా... ఆ రోజు హాయిగా పల్లెంత నిద్రపోతుంది. ఆ పల్లె .. నుంచి పట్నం దాకా అడుగడుగునా అనేక మంది గ్రామ దేవతలు దర్శనమిస్తారు. వ్యవసాయ సీజన్లో పంటలను రక్షించుకునే తాపత్రయంలో జరుపుకునే పండుగ బువ్వలేనోళ్లు బువ్వ బుట్టాలని బోనమెత్తే ఒక బహుళ సమిష్టి సంస్కృతికి

దండిగా టెంకాయలు కొట్టి సాంబ్రాణి పొగలతో మొక్కులు తీర్చుకున్నారంటే ఏరువాకకు ఎతమెసినట్టుగా అంతా శుభమే జరుగుతుందన్న విశ్వాసం. ఇదంతా ఆది నుంచి వస్తున్న తంతు అంబరాన్ని తాకే సంబరం ఒక నమ్మకం. ఊరు ఊరంతా బాగుండాలనే... మట్టి మీది ఒట్టేసి పబ్బతి కోరే... బోనాల పండుగ. జనమంతా ఉత్సహాంగా ఉత్సవంగా.. జరుపుకునే జనం జాతర.

ఈ పండుగలకు మూలం ఆర్యుల ఆగమనం కన్నా ముందు సింధూ నది నాగరికత ఉంది. అప్పటికే ఆ గ్రామీణ దేవతల ఆరాధన మొదలైందనే ఆధారాలున్నాయి క్రీస్తుపూర్వం మూడు వేల సంవత్సరాల కన్నా పూర్వం నుంచే ఈ తరహా గ్రామీణ దేవతల ఆరాధన అమలులో ఉంది. సంస్కృతికి పునాదిగా శ్రమ ఉండడం శ్రమ జీవులకు ప్రజలు అమ్మ తల్లి (ఎశీ్త్రవతీ స్త్రశీసవం) పేరిట మాతృదేవతరాధనగా పూజించడం. మనిషికి వంశం కానీ శక్తులన్నింటిని దేవత/దేవుడుగా మానవ అతీతమైనవి (ంబజూవతీ జూశీషవతీ)గా భావించాడు. తన జాతికి రాబోయే విపత్తులను తొలగించుకోవచ్చుననే భావన. అది మానవులలో ఏర్పడింది. ఆర్యులు ద్రావిడులు. అంతకన్నా ముందున్న ఆదిమ జాతుల ప్రజలు ఈ ప్రపంచంలో.. మంచి చెడ్డలకి కారణం కొన్ని అతీతమైన శక్తులున్నాయని వారు నమ్మారు. ముఖ్యంగా వ్యాధులకు మరణాలకు కరువు కాటకాలకి దేవతలు లేదా శక్తుల ఆగ్రహమే అని వాళ్ళ నమ్మకం.

ప్రతి క్రతువు ఆచారం వెనుక ఒక శాస్త్రీయత ఉంది. అప్పటి సామాజికావసరంగా ఉంది. రుతు కాలగమనాలపరంగా వ్యాధులకు రోగాలకు అనువైన సమయం, వేసవి ముగిసి తొలకరి వర్షాలు విస్తారంగా పడే ఈ కాలం. జంతువులు, మనుష్యుల దేహాలు, ఆరోగ్యాలు, అస్తవ్యస్థతకు లోనవుతాయి. భూమి నుండి అనేక క్రిములు, పురుగులు పుట్టుకోస్తాయి.

అందుకే దీన్ని ఈగ కాలం అని కూడా అంటారు. అమ్మతల్లి (ంఝశ్రీశ్రీ జూశీఇ) గుత్తర (విరోచనాలు) ఆటలమ్మ (ఎష్ట్రఱఎఎవఅ జూశీఇ)వంటివి పట్టిపిడిస్తాయి. వచ్చే రోగాల నుండి నయం కావాలని పసుపు బెల్లం నీరు బియ్యం కలిపిన అన్నం తినడం, పసుపు యూరిట్ బయోటిక్స్ రోగకారకాలను నాశనం చేస్తాయి. వేపరెమ్మలు శరీరాలనిండా పసుపు ఆరోగ్యం స్వాంతన చేకురుతుంది. అందుకే ఆ కాలంలో తన తమ గ్రామం లేదా తెగను సంరక్షించేందుకు తమదైన ప్రత్యేక గ్రామీణ ప్రతీకలతో కూడిన దేవతలను పూజించటం ఆరంభించారు. ఇవన్ని నాగరికతలు వెల్లడిస్తున్న సత్యాలు

కాలాలను అధిగమించి తరాలను దాటి ప్రస్తుతం కూడా కొనసాగుతున్నాయి. దీనికి సజీవ తార్కాణమే బోనాలు పక్కా శూద్రుల పండుగ పూజారి ఉండడు, వేద మంత్రాలు శ్లోకాలు లేవు. తెల్లబట్టపరిచి పటం వేసి బైండ్లలు జమ్మిడిక వాయిస్తూ కథలు చెప్తారు. తెలంగాణ ప్రాంతంలో స్త్రీలను గౌరవించే సాంప్రదాయం బోనాలు, బతుకమ్మ పండుగలలో ప్రధానంగా పాల్గొనేది మహిళలే పూజలందుకునేది కూడా స్త్రీ దేవతలే కావడం ఓ విశేషం. శిగాలు, పునకాలు సాధారణంగా ఎవరికి వస్తాయి? అని మనం పరిశీలిస్తే పేదరికంతో... బాధలతో ఇబ్బందులు పడే శూద్ర స్త్రీలు, ప్రధానంగా యాదవ స్త్రీలు, నిరక్షరాస్యులు మాత్రమే శిగాలు ఉగుతారు అగ్రకులాల స్త్రీలు ఊగినట్లు ఎక్కడ దాఖలాలు కనపడవు.

నేడు అమ్మతల్లుల పండుగలలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. నేడు గుడులన్ని అగ్రహారాలు ఆక్రమించాయి. బోనం కుండకు బదులు బిందెలు అవి ఇత్తడివి కాకుండా బంగారు పూత పూసిన బోనం ఒక "స్టేటస్ సింబల్" గా మారింది రాయివిగ్రహం (ర్శీఅవ ఎవఅస్త్రవ) కు బదులు గుడిగోపురాలు వెలిసాయి. పూజారులు లేని చోట బ్రాహ్మణులు వచ్చారు ఇప్పుడు మంత్రాలు, శ్లోకాలు, యజ్ఞలు పుట్టాయి. శిష్ట సంప్రదాయం చుట్టుముట్టింది ప్రతి గుడికి ఒక చైర్మన్ కార్యవర్గం ఏర్పడింది. వనరులన్ని ఆదిపత్య వర్గాల చేతుల్లోకి మారాయి. శ్రమ జీవుల పండుగను సైతం మతపరంగా గుడులన్నీ పెట్టుబడి వ్యాపార కేంద్రాలుగా మారాయి. మార్పు లేకుండా మానవ సమాజం లేదు. ప్రతి మార్పు ప్రజలకు ఉపయోగ పడాలి.

ఆషాడమాస బోనాల జాతరలో ఒక శాస్త్రీయతతో పాటు సాంస్కృతికంగా "భక్తి పూర్వకంగా" ఆరోగ్యపరంగా ఆరాధన క్రతువుల్లో అంతర్గర్భితంగా దాగి ఉన్నది. ఇదంతా లోకకళ్యాణం, సకలజన సంక్షేమం. శ్రమైక జీవన సౌందర్యం. వ్యవస్థలో అందరికి అన్నం దోరికితే... అమ్మ తల్లుల అవసరం అంతగా పెరిగేది కాదమో... కొమ్మ చెక్కితే బొమ్మ...కొలిచి మొక్కుతే... "అమ్మ" కాదంటే ఏది లేదు. ఇది ఊరుమ్మడి ఉత్సవం. ఇది ఒక శ్రమ సంస్కృతి. శ్రామికలోకమంతా జరుపుకొనే పండుగ. స్త్రీ మూర్తిని గౌరవించేదిగా స్త్రీని మహిషాసురవర్ధినిగా, మహాశక్తిగా, మహాతల్లిగా స్త్రీని పూజించే బోనాల పండుగకు శరణార్థి.



**భూపతి వెంకటేశ్వర్లు**
తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం టిపిఎస్కె రాష్ట్ర అధ్యక్షులు

## మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం అవగాహన సదస్సు

**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 25 :**
నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ ఆధ్వర్యం లో మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు నర్సప్ప,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ, న్యాలక్కల్ మండల అధ్యక్షులు నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, పాల్గొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం పై పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు,నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీం,మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్, స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావు, మాట్లాడుతూ...సమాజంలో ఒక



వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారికి కాపాడవచ్చు అన్నారు. ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంతో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి సామాజిక. సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం. లాంటి చర్యలకు పాల్పడినట్లుగా. ఎవరిలోనైనా ఉపాద్యాయులు గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా. ఉంచబడతాయని, కావున గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఎస్ఐ కోటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం, పాఠశాల విద్యార్థులు, పోలీస్ సిబ్బంది సీనియర్ జర్నలిస్టు విఠల్ తదితరులు పాల్గొన్నారు.



## లా సెట్ లో 13 ర్యాంక్ సాధించిన తేజ

**వెలుతురు నల్లగొండ జూన్ 25:**
నల్లగొండ జిల్లా కేంద్రానికి చెందిన లింగంపల్లి వెంకటయ్య కుమారుడు తేజ రాష్ట్ర స్థాయిలో 5 సంవత్సరాల లా సెట్ లో 13 వ ర్యాంక్ సాధించాడు. నిరుపేద కుటుంబంకి చెందిన తేజ చిన్న తనం నుండే లాయర్ కావాలనే ఉత్సాహం ఉండేది అని అదే క్రమం లో పట్టువదలకుండా చేసిన మొదటి ప్రయత్నంలోనే 13 ర్యాంక్ రావడం. సంతోషంగా ఉంది అని వెలుతురు తో తెలిపారు.

# పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలి.

- అసెంబ్లీలో తీర్మానం చేసిన బీసీ బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలి.
- బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వకుంటే యుద్ధమే
- రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తాం.పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 25**

పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. అసెంబ్లీలో చేసిన బిల్లుకు గవర్నర్ ద్వారా జీవో తీయాలన్నారు. రామన్నపేట సుభాష్ సెంటర్లో నిర్వహించిన సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామన్నారు. అలాగే కామారెడ్డి డిక్లరేషన్ హామీను అమలు చేయాలి. లేకుంటే యుద్ధమే ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్నారు. 60 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా 12% దాటలే ఇదెక్కడి ప్రజాస్వామ్యం ఇది అటవీక న్యాయం ఎమ్మెల్యే లు మీరే ఎంపీ లుమీరే మంత్రులు మీరే ముఖ్యమంత్రి మీరే బీసీలు సర్పంచులు ఎంపీటీసీ, జెడ్పీటీసీ లు అయితే గిట్ల ఓర్వలేరా బీసీ రిజర్వేషన్ పెంచుటకు న్యాయపరమైన చిక్కులు ఎలాంటివి లేవన్నారు రాజ్యాంగం లోని 253 డి 6 టీ 6 ప్రకారం స్థానిక సంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లు ఖరారు చేసుకోవచ్చని, ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగకూడదనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. పక్క రాష్ట్రం బీహార్లో 69 శాతం తమిళనాడులో 70% అమలవుతుంటే ఇక్కడ ఎందుకు సాధ్యం కాదన్నారు. హామీలు ఇచ్చి తప్పించుకుందామంటే మరో తెలంగాణ ఉద్యమాన్ని చూస్తారు.తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ లీడర్లను బట్టలు ఇప్పించి, ఉరికించి కొట్టింది. మరువకురి మల్లాది రిపీట్ కావొద్దు అంటే బీసీలకు 42% రిజర్వేషన్స్ ఇవ్వాలి. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బీసీ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ పెద్దలు చూడటం అత్యంత దుర్మార్గం అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేసి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే బీసీలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశ వ్యాప్తంగ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పిస్తామని, రాహుల్ గాంధీ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో చెప్పినందుకే..కాంగ్రెస్ పార్టీకి 99 ఎంపీ సీట్లు దక్కిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో బీసీలను మోసం చేసినందుకే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారానికి దూరమైందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా మరోసారి బీసీలను మోసం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూస్తున్నారని, అదే జరిగితే.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పుట్టగతులు లేకుండా పోతుందని, అన్నారు. ఇప్పటికైనా అసెంబ్లీలో పెట్టిన బీసీ బిల్లుకు జీవో తీసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కులగణనలో దేశానికి ఆదర్శంగా నిలిచిన బీహార్ రాష్ట్రాన్ని మోడల్ గా తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఏది ఏమైనా,కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచైనా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేసేలా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు వచ్చేలా కుల సంఘాలన్నీ ఏకతాటి మీదిగా ఉండి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మహిపాల్ రెడ్డి, మోట నవీన్ కుమార్, పులిగిల్ల కృష్ణయ్య, ఆకిటి శివ,మోటి శివ, సాయి, మల్లేష్, విష్ణుమూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ఇనుగుర్తి,జూన్ 25,వెలుతురు:**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం లో పలు బాదిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పరామర్శించారు. చిన్ననాగారంలో బైరు సోమక్క(76) కన్ను మూయగా ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు మునిగంటి కుమార్,రమేష్ సోదరుల నాన్న నర్సయ్య ఇటీవల కన్నుమూయడంతో వారి ఇంటికి వెళ్లి కుమార్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో ఆక్సిడెంట్ గురై గాయపడిన మీట్య తండా పరిధి పంతులు తండాకు చెందిన బాధితులను శంకర్ నాయక్ పరామర్శించారు.అనంతరం ఇనుగుర్తి కి చెందిన దారుణ హత్యకు గురైన సట్ల అంజలి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.మాజీ ఎమ్మెల్యే వెంట పార్టీ నెల్లికుదురు మండల అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి,మద్దెల సుధాకర్,కసిరబోయిన విజయ్ యాదవ్,బైరు భద్రయ్య గౌడ్,చెడు పాక యాకూబ్, బైరు వినయ్,వడపల్లి సందీప్,పింగిలి శ్రీనివాస్,గండు నాగయ్య,బేతమర్ల చంద్రయ్య,నరేష్,బాలు నాయక్,ఉడుత అనిల్,రవి నాయక్ తదితరు లు పాల్గొన్నారు.

## తాటిచెట్టు మీదనుండి పడి కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన ఎర్ర తిరుమలేశ్ మృతి.

***నేలకొరిగిన మరో గీత కార్మికుడు, తక్షణమే ప్రభుత్వం 25 లక్షలు ఎక్స్ గేషియన్ ప్రకటించాలి.***

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 25**



సాయంత్రం 4:30 ప్రాంతంలో కొమ్మాయి గూడెంలోని కాటమయ్య గుడి వద్ద తాటిచెట్టు ఎక్కి దిగెక్రమంలో పైనుండి కింద పడగా రామన్నపేట హాస్పిటల్ కి తరలించారని అప్పటికే చనిపోయాడని డాక్టర్ చెక్ చేసి,చెప్పారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్ష్రేషియా ప్రకటించాలని, గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.వారి వెంట గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, ఎర్ర బిక్షపతి తదితరులు ఉన్నారు.

## ప్లాస్టికు ప్రపంచానికి పెను ప్రమాదం తహసీల్దార్ నరేష్

**మునుగోడు వెలుతురు జూన్ 25:**



ప్లాస్టికు ప్రపంచానికి పెను ప్రమాదం మానవాళి తప్పిదలే పర్యావరణానికి ప్లాస్టిక్తో హానికరం ఉందని మునుగోడు తహసీల్దార్ నేలపట్ల నరేష్ అన్నారు మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ను అరికట్టందే పర్యావరణాన్ని కాపాడలేమని ప్రతి ఒక్కరు గుర్తించి ప్లాస్టిక్ ను



అరికట్టాలని ఆయన విద్యార్థులకు సూచన చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు విద్యార్థులు యువకులు ప్రజలు పర్యావరణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు సకల చరాచరా జీవులకు జీవం పోసిన పర్యావరణం మానవ తప్పిదలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడకుండా ప్రజల జీవరాశుల మొనగాడు కోసం ప్రకృతిని కాపాడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కుడుతాల రత్నయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా విధ్వంసాన్ని వ్యతిరేకించండి.

- 27 ధర్నాను విజయవంతం చేయాలి: టిపిటిఎఫ్



**ఇనుగుర్తి, జూన్ 25,వెలుతురు:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న విద్యా విధ్వంసం మానుకోవాలని హైదరాబాదు ఇందిరా పార్కు వద్దా వద్ద 27న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అధ్యాపకులకు,ఉపాధ్యాయులకు, పేరెంట్స్ కు పిలుపునిచ్చారు.ఈ మేరకు మండలంలోని చిన్న ముప్పారం హై స్కూల్ వద్ద బుధవారం టిపిటిఎఫ్ జనరల్ సెక్రటరీ కదిర ప్రభాకర్ అధ్యక్షతన కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ,కాషాయీకరణను వేగవంతం చేస్తుండగా,మరోవైపు రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యను ధ్వంసం చేసిన విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు.కార్యక్రమంలో నెల్లికుదురు ఎంఈఓ రాందాస్, టిపిటిఎఫ్ జిల్లా మండల నేతలు సంగ శ్రీనివాస్,ఎండి సైదులు పాషా,కదిర ప్రభాకర్,బిక్షపతి,మల్లయ్య,శైలజ,రాజేష్ కుమార్, సాగర్, వీరన్న, రమేష్ శ్రీనివాస్ ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి లో టి.డి.పి లో చేరికలు..



**ఇనుగుర్తి,జూన్ 25,వెలుతురు:**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచంద్ర రావు సమక్షంలో నాయకులు రవీందర్ రెడ్డి,వెంకన్నల ఆధ్వర్యంలో బుధవారం పలువురు టిడిపిలో చేరారు. వీరిని రామచంద్ర రావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణలో పార్టీకి పునర్వైభవం తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. స్థానిక ఎన్నికల్లో బరిలో ఉండడం ఖాయమన్నారు.సుమారు 100 మంది టిడిపిలో జాయిన్ అయ్యారన్నారు.కార్యక్రమంలో గుజ్జునూరు వెంకన్న, జీలుగుల పుల్లయ్య, ఓరుగంటి రామస్వామి, శివరాత్రి ముత్తయ్య, మేకల ఉప్పలయ్య, గుండ్రపల్లి పెద్ద శంకరయ్య, గుండ్రపల్లి చిన్న శంకరయ్య, వద్దిరాజు వెంకటేశ్వర్లు, కాడ పోయిన వెంకన్న, పోతుల శ్రీను, నరెడ్ల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాయిగూడెం ధర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనుల్లో ఇండ్లు,ఇండ్ల స్థలాలు కోల్పోకుండా చూడాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్.
- జిల్లా కలెక్టర్ కు వినతి



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 25**

కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డి పల్లి కాల్వ పనుల పునర్నిర్మాణంలో ఇండ్లు,ఇంటి స్థలాలు కోల్పోకుండా పేదలను ఆదుకోవాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్మారెడ్డిపల్లి కాల్వ భూ బాధితులతో, కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ, ధర్మారెడ్డిపెల్లి కాలువ పునర్నిర్మాణ పనుల సందర్భంగా కొమ్మాయిగూడెం గ్రామంలో సుమారుగా 15 పేద కుటుంబాలకు చెందిన ఇండ్లు, ఇంటి స్థలాల మధ్యలో



నుండి ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ పెట్టడంతో భూ బాధితులు భయాందోళనకు గురితవుతున్నారని అన్నారు. గతంలో భూములు కోల్పోయిన రైతులకే ఇప్పటికీ కొంతమందికి డబ్బులు అందలేదని మళ్లీ కష్టపడి కట్టుకున్న ఇండ్లు, కొనుక్కున్న ఇంటి స్థలాలు పోతే పేదలు తీవ్రంగా నష్టపోతారని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి వేరే ప్రత్యామ్నాయం చూపాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, శానగొండ వెంకటేశ్వర్లు, తిరుపాల పాండు,జాల చంద్రయ్య,జాల జంగయ్య,బాలగోని గణేష్,బాత్క బుగ్గ స్వామి, బాత్క మహేష్,జాల భారతమ్మ,జాల జంగమ్మ,తిరుపాల యాదమ్మ, వీరమల్ల పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.


## ఇంద్రపాలనగరం పాల సంఘం చైర్మన్ గా టిఆర్ఎస్ అభ్యర్థి గోర్ల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 25**

మండలం ఇంద్రపాలనగరం పాల సంఘం ఎన్నికల్లో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గొర్ల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అంతకు ముందు జరిగిన డైరెక్టర్ ఎన్నికల్లో, నూతన డైరెక్టర్లుగా గర్దాసు వెంకటేశం,కంబాల పెళ్లి లింగస్వామి, ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతన చైర్మన్గా ఎన్నికైన గొర్ల సత్యనారాయణ ను బిఆర్ఎస్ యువ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాస్ విక్రమ్ నూతనంగా ఎన్నికైన వారిని అభినందించినారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు సింగన బోయిన జంగయ్య, కొలగాని పాండు, బిఆర్ఎస్ నాయకులు రవ్వ నరసింహ, రాస వెంకటేశం, సింగనబోయిన సత్యనారాయణ, పగడాల వెంకటేశం, రవిశంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులపై అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు



**మునుగోడు,జూన్ 25 (వెలుతురు):**

క్రైస్తవులపై నిరాధారమైన ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవలప్మెంట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు సంద బాలస్వామి, ఉపాధ్యక్షులు మార్నేని ప్రభాకర్ లు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ తేదీ 25- 06-2025 రోజున ఒక తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అవాస్తవం నిరాధారమైనదని పేర్కొన్నారు. నల్లగొండ బిషప్ దమన్ కుమార్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు అవాస్తవమని కొందరు ఆయనపై బురద చల్లుతున్నారని ఆరోపించారు.క్రైస్తవ మతస్థుల మీద లేని పోనీ ఆరోపణలు చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని త్వరలోనే వారికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. క్రైస్తవులకు ఎల్లప్పుడూ ఆల్ ఇండియా క్యాథలిక్ క్రిస్టియన్ డెవల ప్మెంట్ అసోసియేషన్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## సర్పంచుల ఆత్మహత్యలపై సుమోటగా మానవ హక్కుల కమిషన ర్ ప్రభుత్వంపై కేసు నమోదు చేయాలి

### ప్రభుత్వం బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**

బుధవారం రోజున హైదరాబాద్ నాంపల్లిలో తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం మానవ హక్కుల కమిషనర్ గారికి ప్రభుత్వం గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు పెండింగ్ చెల్లించకపోవడంతో రాష్ట్ర సర్పంచుల ఆత్మహత్యలపై సుమోటగా కంప్లైంట్ తీసుకోవాలని జరుగుతుంది తెలంగాణ రాష్ట్రంలో 2019 సంవత్సరం నుంచి 24 వరకు మాకు పంచాయతీలో సర్పంచ్ల ఎన్నికైన సర్పంచ్ లు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామాలలో అభివృద్ధి పనులు డబ్బులు వడ్డీలకు తెచ్చి అభివృద్ధి పనులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు 18 నెలలుగా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్య




పాల్పడుతున్నది అప్పుల బాధతో రోజుకో సర్పంచ్ మరణిస్తున్నాడు అయినా గాని స్పందించని ప్రభుత్వం పై చర్య తీసుకొని మా బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వగలరని కోరుచున్నాము తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి సుల్లేరు సర్పంచ్ బీరప్ప కుమాన్ పల్లి సర్పంచ్ కోర్వ గంగాధర్

## అంగన్వాడి సెంటర్స్ సిడిపిఓ విజిట్..



**ఇనుగుర్తి, వెలుతురు జూన్ 25:**

మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం లోని అంగన్వాడి కేంద్రాలను ఐసిడిఎస్ సిడిపిఓ కె.శిరీష, సూపర్వైజర్ కె.దుర్గ తో కలిసి బుధవారం విజిట్ చేశారు.ఇనుగుర్తి అంగన్వాడి సెంటర్లు1,4,5 తోపాటు వీరారెడ్డిపల్లి ఒక కేంద్రం, కేసముద్రం మండలం మహబూబ్ పట్నంలో ఒక సెంటర్ ను సిడిపిఓ సందర్శించి రికార్డులను,హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.ఇనుగుర్తి 5వ,సెంటర్ పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫుడ్డులో మెను కచ్చితంగా పాటించాలని,సెంటర్లలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం పెంచుకోవాలని ఆయా కేంద్రాల టీచర్లకు సూచించారు.బాలింతలు,గర్భిణీలు ప్రతిరోజు సెంటర్లలో భోజనం చేసేలా చూడాలని చెప్పారు.

## జిల్లాలో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనల స్వీకరణ

- జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 24**

మాదక ద్రవ్యాల నిర్వహణ నిర్మూలించడం కొరకు జాతీయ కార్యచరణ ప్రణాళిక పథకం క్రింద జిల్లాలో డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటు కొరకు అర్హత, అనుభవం కలిగిన స్వచ్ఛంద సంస్థల నుడి ప్రతిపాదనలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల సంస్థలు ఈ-అనుదన్ (http://grants-msje.gov.in/ngo-login) పోర్టల్లో ఈ నెల 30వ తేదీ లోపు తమ వివరాలు నమోదు చేసుకోవాలని, అనంతరం దరఖాస్తును జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ వెలుతురు

## రైతు భరోసాలో 1 లక్షా 52 వేల 442 రైతుల ఖాతాలలో నగదు జమ

- జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా పథకంలో భాగంగా 1 లక్షా 52 వేల 442 రైతుల ఖాతాలలో 198 కోట్ల 58 లక్షల 37 వేల 377 రూపాయలు జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా 1 లక్షా 52 వేల 621 మంది రైతులకు సంబంధించిన 198 కోట్ల 96 లక్షల 63 వేల 519 రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 52 వేల 442 రైతుల ఖాతాలలో 198 కోట్ల 58 లక్షల 37 వేల 377 రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

గ్రామీణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాల ఔత్సాహిక మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సలెరేటింగ్ ఎం.ఎస్.ఎం.ఈ. పెర్ఫారెన్స్)లో భాగంగా ప్రభుత్వ పరిశ్రమల శాఖ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థల సంయుక్తంగా అలీప్ (అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్రేనియర్ ఆఫ్ ఇండియా) సంస్థ సారథ్యంలో ఒక్క రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఔత్సాహిక మహిళలకు అవగాహన సదస్సు అనంతరం 15 రోజుల పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తుల మార్కెటింగ్ మెళకువలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఆచరణీయ పరిశ్రమలకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్, బ్యాంకుల ద్వారా ఋణ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జి.ఎం., అలీప్ సంస్థ అధ్యక్షులు రమాదేవి, ప్రాజెక్టు అధికారి ఖాసీం మహమ్మద్, ప్రాజెక్టు సమన్వయకర్త వంశీ, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డి.పి.ఎం., ఎ.పి.ఎం. జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, గా తన్నీరు రమేష్.




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

ఇటీవల జరిగిన అడ్మినిస్ట్రేటివ్ బదిలీల్లో భాగంగా బెల్లంపల్లి మున్సిపాలిటీలో కమిషనర్ గా పని చేస్తున్న శ్రీనివాసరావు, సి డి ఎం ఏ కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో మేనేజర్ గా పని చేసిన తన్నీరు రమేష్, ను, ప్రమోషన్ పై బెల్లంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ గా, నియమించారు.

## అంగవైకల్యం ఉన్నదని పాఠశాలలో అడ్మిషన్ ఇవ్వడం లేదు.

- అడ్మిషన్ కల్పించి ఆదుకోవాలని.
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మహేందర్ చౌదరి.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

తన కొడుక్కి అనుకోకుండా అంగవైకల్యం రావడంతో, ఎల్కేజీ నుండి చదువుతున్న పాఠశాలలో, నాలుగవ తరగతి పూర్తి చేసుకున్న తన కుమారునికి ఐదవ తరగతి రోజు అడ్మిషన్ ఇవ్వడంలేదని, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణానికి చెందిన వ్యాపారి, మహేందర్ చౌదరి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, కు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తన కుమారుడు అరవింద్, ఎల్కేజీ నుండి స్థానిక యువ సంఘటన పాఠశాలలో చదివిస్తున్నానని, అనుకోకుండా గత ఆరు నెలలుగా రెండు కాళ్లు పనిచేయకపోవడంతో నడవలేని స్థితిలో ఉండడంతో, సొంతంగా ఒక మనిషిని నియమించి ప్రతిరోజు స్కూలుకు పంపిస్తున్నామని, మూడవ తరగతి పూర్తి చేసుకుని, నాలుగవ తరగతిలోకి వెళ్లే క్రమంలో సెలవుల అనంతరం, పాఠశాల యాజమాన్యం ఐదవ తరగతిలోకి అనుమతించడం లేదని, రాయడం, చదవడం, అన్ని సక్రమంగానే ఉన్న, కాళు మాత్రమే పనిచేయడం లేదని, తమ కుమారునికి, అడ్మిషన్ ఇప్పించి చదువుకునేందుకు అవకాశం కల్పించి ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు.

## బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలి

**- బాధితుడి కుటుంబానికి అండగా ధర్నా కూర్చున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

పెంచికల్ పెట్ మండలం అగర్ గూడ గ్రామానికి చెందిన ఓ యువకుడు ఫెర్టిలైజర్ షాప్ యజమాని రాచకొండ కృష్ణ వేధింపులకు గురై ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిన్న చోటు చేసుకుంది, యువకుడు ఆత్మహత్యానికి కారణమైన ఫెర్టిలైజర్ యాజమాని రాచకొండ కృష్ణను కఠినంగా శిక్షించాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బాధితుడి కుటుంబ సభ్యులతో కలిసి యజమాని ఇంటి ముందు ధర్నాలో కూర్చున్న సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాధితుడి కుటుంబానికి పూర్తి న్యాయం జరగాలని తన కుటుంబానికి 50 లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి

### రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలంలో కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో అదనపు వసతిగృహ గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ విద్యా రంగ బలోపేతం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ ఇతర అన్ని సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో 66 లక్షల రూపాయల సమగ్ర శిక్ష నిధులతో అదనపు వసతిగృహ గదులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలలో నిలువాలని ఆకాంక్షించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసి అర్హులైన పేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ స్థిర నివాస హక్కును అందిస్తుందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత గల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకొని పథకం లబ్ది పొందాలని తెలిపారు. మండలంలోని 10 గ్రామపంచాయతీలకు చెందిన 345 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం.

### రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నెరవేరుస్తున్నామని రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జైపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ లతో కలిసి హాజరై లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను నిజం చేసి అర్హులైన పేదలకు గూడు కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తూ అర్హులైన లబ్దిదారులకు ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు ఆశ్రయం కల్పిస్తూ స్థిర నివాస హక్కును అందిస్తుందని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్వంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత గల లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద ఆర్థిక సహాయం అందిస్తుందని, ఇంటి నిర్మాణానికి ఉ చితంగా ఇసుకను సరఫరా చేస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకొని పథకం లబ్ది పొందాలని తెలిపారు. బుధవారం రోజున మండలంలోని 11 గ్రామపంచాయతీలకు చెందిన 316 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, గతంలో అందించిన 198 మంది లబ్దిదారులతో కలిపి మొత్తం 514 మందికి అందించడం జరిగిందని, పైలెట్ ప్రాజెక్టు క్రింద మండలంలో 117 మంది లబ్దిదారులకు పట్టాలు అందించడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు రైతు శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుభరోసా నిధులను అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడంతో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, వానాకాలం పంట సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 14 మంది డిపెండెంట్లకు, కారుణ్య నియామక పత్రాలు

- మంత్రి వివేక్ వెంకటస్వామి.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

మందమరి ఏరియాలో 14 మంది డిపెండెంట్ లకు, స్థానిక జిఎం కార్యాలయంలో కారుణ్య నియామక ఉద్యోగ పత్రాలు అందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బొగ్గు గని కార్మికులు అంటే, మా తండ్రి గారైన కాక వెంకట స్వామికి ఎంతో ప్రేమ ఉండేదని, ఆయన కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను మూసి వేయకుండా, అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు తో చర్చించి, ఎన్టిపిసి నుండి 400 కోట్ల రుణం ఇప్పించి ఆదుకున్నారని, లక్షలాది కార్మిక కుటుంబాలకు బాసటగా నిలిచారని అన్నారు. ఈరోజు సింగరేణి సంస్థ లాభాల బాటలో రావడానికి కార్మికుల క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం ప్రధాన కారణమని, తెలంగాణలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని అన్నారు. గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో సంస్థ అభివృద్ధికి ఏ మాత్రం ప్రయత్నం చేయలేదని, కేవలం సంస్థ నిధులను వాడుకోవడానికి పరిమితమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కొత్త గనులు, కొత్తగా ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి దృష్టి పెడతామని, కేంద్ర ప్రభుత్వం చేపట్టే టెండర్లలో సింగరేణి సంస్థ నేరుగా పాల్గొనే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న కుటుంబాలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమరి ఏరియా జిఎం జి, దేవేందర్, గుర్తింపు సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, సింగరేణి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 120 ఫోన్లు పట్టుకున్న రామగుండం కమిషన్ రేట్

**మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా www.ceir.gov.in CEIR: అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి**

**రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**

రామగుండం కమిషనరేట్ పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 120 మొబైల్ ఫోన్లను (సుమారు 18 లక్షల విలువగల) బాధితులకు అందజేత. రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న/ దొంగాలించబడిన సెల్ ఫోన్ ల స్వాధీనంకు సంబందించి సిపి గారి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ బాబు రావు గారి నేతృత్వంలో రామగుండము కమీషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు స్వాదినం చేసుకొన్నా సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న / దొంగలించబడిన సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా సిపి CEIR గురించి వివరిస్తూ.... దొంగతనం కాబడిన కానీ లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ఆచూకీ కోసం సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 6683 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో ఇప్పటి వరకు 2020 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని, గత కొంతకాలంగా సిసిఎస్ ,ఐటి సెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు 120 ల సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రామగుండము పోలీస్ కమీషనరేట్ లో తేది 19-04-2023 నుండి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకం అయ్యిందని ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా, మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని అన్నారు. ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్ లను వెతికి పెట్టడానికి కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER) అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవాడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. CEIR పోర్టల్ అనేది ప్రజలకు వారి మొబైల్ ఫోన్లు పోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు తెలియజేసి, వాటిని తిరిగి పొందేందుకు సహాయపడుతుంది. పోర్టల్‌లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్‌వర్క్‌లలో ఉపయోగించగలగకుండా బ్లాక్ చేస్తుంది, దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుంది. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉంది మరియు ఫోన్లు తిరిగి పొందడం సులభమవుతోంది అన్నారు. ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు




కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, తమ జీవితాలలో ఈ సాయాన్ని చాలా విలువైనదిగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు,సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐ లు ఏ మధుసూదన్ రావు, కే నరేష్, బి జీవన్, ఎం చంద్రశేఖర్, ఎం శివకేశవులు, ఎన్ శ్రీధర్, ఐటీ సెల్ కోఆర్డినేటర్ కో- ఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము,సిసిఎస్ సిబ్బంది , ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు

# వికసిత్ భారత్ బీజేపీ తోనే సాధ్యం



**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 25 :**



దేశంలో నరేంద్రమోదీ గారి సారథ్యంలో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ అన్నారు. మండలంలోని చాప్ట కె, సీతారాం తాండలలో బీజేపీ పార్టీ 11 సంవత్సరాలలో చేసిన కార్యక్రమాల సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నరేంద్రమోడీ గారు 11 సంవత్సరాల కాలంలో ఆయుస్మాన్ భారత్ ద్వారా అందరికి నాణ్యమైన వైద్యం పీఎం ఈజీపి, ముద్ర యోజన ద్వారా లోన్లు,గ్రామ సాడక్ ద్వారా గ్రామాలలో రోడ్లు, జాతీయ రహదార్లకి పెద్ద పీఠ వేశారు.స్వచ్ఛ భారత్ ద్వారా పట్టణ, గ్రామాలలో పారిశుధ్యం, ఇల్లు లేని పేదల కోసం పీఎం ఆవాస్ యోజన ద్వారా ఇండ్ల మంజూరు,అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ అభివృధి పరిచి 4వ స్థానంలో ఉంచారాని అన్నారు.అలాగే పీఎం శ్రీ పథకంకి చాప్ట జిల్లా పరిషత్ స్కూల్ మంజూరు అయిందని ఆ పథకం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని ప్రిన్సిపాల్ నర్సింలు సార్ గారికి సన్మానించారు.పీఎం శ్రీ పథకం ద్వారా చాప్ట జిల్లా పరిషత్ పాఠశాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. పీఎం కిసాన్ యోజన ద్వారా రైతులకు మేలు జరుగుతోందని అన్నారు.రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల జ్ఞానేశ్వర్,బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్ పార్టీ ప్రధాన కార్యదర్శి సచిన్, బూత్ అధ్యక్షులు రాంజీ, నావనాథ్,అనిల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సర్వాయి పాపన్న మోపు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిర్ శ్రీనివాస్ గౌడ్



**కరీంనగర్ వెలుతురు జూన్ 25:**

బీసీ రిజర్వేషన్ చేయకముందే ఎలక్షన్ పెట్టడం నిర్జూర్యం బీసీ రిజర్వేషన్ జనాభా ప్రకారం రిజర్వేషన్ ఏర్పాటు చేయాలి తక్షణమే రిజర్వేషన్ ఏర్పాటు ఎలక్షన్ కు వెళ్లాలి రాష్ట్ర ప్రభుత్వం గడచిన 22 నెలకొస్తున్న ఇంతవరకు రిజర్వేషన్ ప్రక్రియ కొనసాగించడం లేదు బీసీలకు తగిన న్యాయం చేయాలని ఇది రాజ్యాంగ విరుద్ధంగా బీసీలకు అన్యాయం జరుగుతుంది ఎలక్షన్లో పోటీ చేయడం అంటే అనగారిన వర్గాల పెత్తనం ఇంకెన్ని రోజులు కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను అనగా తొక్కడం సమంజసం కాదు బీసీలు తలుచుకుంటే బీసీలమే ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే విధానం ఇకముందు జరుగుతుంది సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మునుగోడు, జూన్ 25 ( వెలుతురు):**

మండలంలోని రత్తిపల్లి గ్రామానికి చెందిన పున్నమ్ లింగయ్య ,బొమ్మగోని వెంకన్న లకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆ గ్రామ మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ గ్రామ పెద్దలతో కలిసి బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి సీఎం సహాయనిధి ఆపదలో అండగా నిలుస్తుందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**మునుగోడు, వెలుతురు ప్రతినిధి జూన్ 25:**

మునుగోడు మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామ శివారులో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా విశ్వాసనీయ సమాచారంతో మునుగోడు ఎస్సై ఇరుగు రవి సిబ్బందితో వ్యక్తులను అక్కడికక్కడే బంధించి నాలుగు సెల్ ఫోన్లు నగదు 1460 రూపాయలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు మునుగోడు సబ్ ఇన్స్పెక్టర్ ఐ రవి తెలిపారు.

# హర్షం వ్యక్తం చేసిన బీసీ సంఘాలు.

### 42 శాతం రిజర్వేషన్లపైన రాష్ట్ర హైకోర్టు తీర్పు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీసీ సంఘాలు స్వాగతించాయి...

**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**



బుధవారం రోజున చిక్కడ్ పల్లిలో జరిగిన బీసీ సంఘాల రాష్ట్ర కన్వీనర్, బాలగోని బాల్ రాజ్ గౌడ్, బీసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దుర్గయ్య, గౌడ్,గౌడ సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్, ఐలీ వెంకన్న గౌడ్ తదితర నేతలు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లను 42 శాతం రిజర్వేషన్లపైన 30 రోజులు గడువు కోరిన ప్రభుత్వం, రిజర్వేషన్లపైన పూర్తి స్పష్టతో ప్రభుత్వం ఉందని ఇంకొంచెం గడువు కావాలని, గడువు లోపు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి ఎన్నికలు నిర్వహిస్తామని ,చెప్పడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయా నికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ గారికి, పిసిసి అధ్యక్షులు,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు,, ఇదే సందర్భంగా ముఖ్యమంతి రేవంత్ రెడ్డి,అఖిల పక్ష నేతలను,బీసీ సంఘాల,నాయకులను డిల్లీ తీసుకెళ్లి ప్రధాని నరేంద్ర మోడీనీ ఒప్పించాలి,పార్లమెంటు లో బీసీ బిల్లుకు ఆమోదం పొందేలా చొరవ చూపాలని,బిసిలకు జనాభా దామాష పద్ధతిలో అన్ని రంగాలలో విద్యా,ఉద్యోగ,ఆర్థిక రాజకీయ రంగాలలో సమ న్యాయం జరిగే వరకు మా పోరాటం కోన సాగిస్తామని,దీనికి బీజేపీ కేంద్ర మంత్రులు, బండి సంజయ్ ,కిషన్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ఈటల రాజేందర్, ధర్మ పూరి అరవింద్, ప్రత్యేక చొరవ తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ నీ ఒప్పించాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ గౌడ్,బీసీ రచయితల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, బైరూ,శేఖర్, ఎంబీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడే సాబ్,సీనియర్ బీసీ నాయకులు,బాలగోని వెంకన్న, ఐలెని గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# "స్వార్థానికి దాసోహమా..? సేవారథులకు సవాల్ చేసిన నేటి రాజకీయులు!"

రాజకీయ నాయకత్వం అనేది సమాజాన్ని మార్గనిర్దేశం చేసే శక్తిగా భావించబడుతుంది. కానీ నాటి నాయకత్వానికి, నేటి నాయకత్వానికి మధ్య స్పష్టమైన తేడాలు మనం గమనించవచ్చు. వీటిని వ్యక్తిగత తత్వం, ప్రజల పట్ల బాధ్యత, పాలన తీరులు, నీతి, విలువల పరంగా విడమరిచి పరిశీలించాల్సిన అవసరం ఉంది.నాటి నాయకులు మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభభాయ్ పటేల్, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, రామ్మనోహర్ లోహియా లాంటి వారు ప్రజాసేవకు ప్రాధాన్యం ఇచ్చారు. వారు స్వాతంత్ర్య పోరాటం, సామాజిక సమానత్వం కోసం రాజకీయంలోకి వచ్చారు. కానీ నేటి నాయకులలో చాలామంది రాజకీయాన్ని అధికారం కోసం ఒక వృత్తిగా మార్చారు. సేవకంటే లాభం కోసం రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నారు.

నాటి నాయకులు విద్యావంతులే కాదు, విశ్వవిద్యాలయాల స్థాపన, పరిశోధనలకు పునాదులు వేశారు. వారు చదివిన పుస్తకాల దెబ్బకి సమాజాన్ని ఆలోచింపజేశారు. నేటి నాయకుల్లో కొందరికి బేసిక్ విద్యే లేదు. ఆలోచన కంటే ప్రచారమే ముఖ్యమయ్యింది. సమకాలీన రాజకీయాల్లో అశ్లీల వ్యాఖ్యలు, విమర్శల పరంపర కనిపిస్తోంది.

నాటి నాయకులు అనేక మతాలు, కులాలు, వర్గాల మధ్య సౌభ్రాతృభావాన్ని పెంపొందించేలా వ్యవహరించేవారు. వారి వ్యక్తిత్వం సాదాసీదా జీవన శైలికి ప్రతిరూపం. కానీ నేటి నాయకులు అహంకారంతో, ద్వేషభావంతో మాట్లాడుతున్నారు. చొక్కాల మీద రాయబారాలు కాకుండా సోషల్ మీడియాలో తిడుడుకు దిగుతున్నారు.దేశం ప్రజాస్వామ్య బద్ధంగా నడవాలంటే నియమాలు, వ్యవస్థలు, రాజ్యాంగం అనే మూడు పునాది స్తంభాలు బలంగా ఉండాలి. కానీ ఈ మధ్యకాలంలో నాయకులు చేసే వ్యాఖ్యలు, అధికారాన్ని అడ్డుగా చేసుకునే విధానం, చట్టాలను అఘోరంగా వాడుకుంటున్న తీరును చూస్తే ప్రజాస్వామ్యం పై ఒక ఉగ్ర ప్రమాదం ముంచుకొస్తోంది అన్న భావన కలుగుతోంది. ఈ క్రమంలోనే తెలంగాణ రాజకీయాల్లో ప్రముఖ నేతలు చేసిన కొన్ని వ్యాఖ్యలు %-% ఉదాహరణకు మంత్రి కేటీఆర్ "నేను జైలుకెళ్తే రెస్ట్ తీసుకుంటా" అన్న మాటలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నాను" అన్న వ్యాఖ్య %-% తీవ్రంగా చర్చనీయాంశమవుతున్నాయిఈ వ్యాఖ్యలు ఆ వ్యక్తుల స్వభావానికి మించి, రాజ్యాంగ వ్యవస్థల పట్ల వారి అవగాహన, గౌరవం ఎంత ఉందో ప్రతిబింబిస్తాయి.చట్టం అనేది సామాన్యుల్ని కాపాడే రక్షణ కవచం కావాలి కానీ, రాజకీయ ప్రత్యర్థులపై ప్రతీకారం తీర్చుకునే ఆయుధంగా మారిపోతున్న తీరు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కనిపిస్తోంది. తాజాగా కేటీఆర్ చేసిన "నేను జైలుకు పోతే రెస్ట్ తీసుకుంటా" అన్న వ్యాఖ్యలో, ఒక వైపు వెక్కిరింపు ఉంది, మరోవైపు చట్టాలను తక్కువచేసే ధోరణి స్పష్టంగా కనిపిస్తుంది. నాయకులెవరైనా చట్టాన్ని గౌరవించాల్సిన బాధ్యత వారికి ఉంది. కానీ చట్టాన్ని ఒక నాటకంగా, తాము కావాలంటే తట్టుకోగలిగే ఆటగా భావిస్తే ప్రజల న్యాయపరమైన నమ్మకం గల్లంతవుతుంది. జైలు రెస్ట్ తీసుకునే స్థలం కాదు - ప్రజాప్రతినిధుల బాధ్యతతో కూడిన భాష అవసరం

ప్రజా సేవకులుగా, ప్రజల ఓట్లతో గెలిచిన నాయకులు మాట్లాడే ప్రతి మాటకు బరువు ఉంటుంది. ముఖ్యంగా యువతపై ప్రభావం చూపే ప్రజాప్రతినిధులు, బహిరంగంగా చేసే వ్యాఖ్యలు నిత్య జీవితంలో సాంఘిక విలువలపై, న్యాయ వ్యవస్థపై, శిక్షల పట్ల ఉన్న ఆలోచనలపై ప్రభావం చూపుతాయి. ఇటీవలి రోజుల్లో ఈ వ్యాఖ్యను తేలికగా తీసుకోవాలా? గంభీరంగా ఆలోచించాలా? రాజకీయంగా విమర్శలు చేయడానికి ఇది ఒక ఛాన్స్ కాదేమో కానీ, దీని వల్ల భవిష్యత్ తరాల మనస్తత్వం ఎలా మలుచుకుంటుందో అనే దానిపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక ప్రముఖ నాయకుడు జైలును 'విశ్రాంతి తీసుకునే స్థలం'గా పేర్కొనడం శిక్షా వ్యవస్థను అపహాస్యం చేసేలా ఉంది. నిందితులకు ఇది ఎంత మాత్రం సరైన సందేశం కాదు.జైలు అనేది శిక్షను అనుభవించే స్థలం. అది ఒక వ్యక్తి చేసిన తప్పుకు, న్యాయ ప్రక్రియలో తేలిన తీర్పుకు అనుగుణంగా శిక్ష విధించే స్థలం. అక్కడ మనుషులు తమ తప్పులను గ్రహించి మార్పు చెందాల్సిన అవసరం ఉంది. అలాంటి చోటను 'రెస్ట్ ఫామ్'గా చూడటం కేవలం అనుచితమేగాక, ప్రమాదకరమైన దిశలో సామాజిక చింతనను మళ్లించే ప్రయత్నంగా మారుతుంది.

ఒక నాయకుడు ఇలా చెప్తే రేపు ఒక దొంగ, ఒక మర్డర్ నిందితుడు, ఒక దళారి కూడా అదే విధంగా "జైల్లో రెస్ట్ తీసుకుంటాం" అని మాట్లాడే పరిస్థితి వస్తుంది. ఇది నేర చరిత్రను 'కులుకుకొని వెళ్లి వచ్చే సరదా ప్రయాణంగా' చూడడం లాంటి ప్రమాదకర దృక్పథాన్ని పుష్కలంగా ప్రోత్సహిస్తుంది. ఇక న్యాయ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని కూడా దెబ్బతీస్తుంది.

జైలు అనే మాట వింటే భయపడేలా, బాధ్యతతో మెలగేలా ఉండాలి. కానీ నాయకులే జైల్లో విశ్రాంతి గురించి మాట్లాడటం అంటే – నిందితులు ఆ స్థలాన్ని ఓ 'ఫామ్ హౌస్'గా ఊహించుకుంటే నేరస్థుల సంఖ్య తగ్గదు, పెరుగుతుంది. ఇది నైతికంగా, సామాజికంగా అంగీకరించలేని విషయం. నాయకుల మాటలు ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలి. అలాంటప్పుడు బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం ఎంతో ప్రమాదకరం. ఇది కేవలం కేటీఆర్ వ్యక్తిగత వ్యాఖ్య మాత్రమే కాదు, ఇది శిక్షా విధానం పట్ల సమాజంలో ఉన్న భావనలపై ప్రతిబింబం. ప్రజాప్రతినిధుల ప్రవర్తన, భాష, మాటల్ని చూసి పౌరులు తమ అభిప్రాయాలను మలుచుకుంటారు. వారు చెప్పే మాటలే నేరానికి సంబంధించిన దృష్టికోణాలను నిర్ధారించగలవు. ప్రజలలో 'నేరం చేసినా సరే, నాయకుడైతే జైలూ విశ్రాంతికేంద్రమే' అనే దురాలోచనకి బీజం వేయకూడదు. కాబట్టి కేటీఆర్ చేసిన వ్యాఖ్య బాధ్యతారాహిత్యంగా ఉందని స్పష్టంగా చెప్పాలి. ఆయన స్థాయిలో ఉన్న నాయకులు ఈ విషయాన్ని గంభీరంగా పరిశీలించి భవిష్యత్తులో ఇలాంటి మాటలతో ప్రజలలో తప్పుదారి చూపే ప్రయత్నాలు చేయకూడదు. నాయకత్వం అనేది మాటలలోనే మొదలవుతుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే, నాయకులు సంయమనంతో, బుద్ధి చిత్తంతో మాట్లాడాలి.

ఈ నేపథ్యంలో ప్రజలూ కూడా అప్రమత్తంగా ఉండాలి. జైలు అనే శిక్షాస్థలాన్ని సరిగ్గా ఉపయోగించకపోతే అది నేరస్థులకు ముద్దుబోయే స్థలంగా మారిపోతుంది. రాజకీయ నాయకులు తమ మాటల వలన బాధ్యత వహించాలి. జైలు ఓ ఫామ్ హౌస్ కాదని, అది తప్పు చేసిన వారికి తీర్పు కట్టే స్థలమని నిర్ఘాటంగా గుర్తు పెట్టుకోవాలి. ఇకరేవంత్ రెడ్డి "రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్నాను" అన్న వాక్యం కేవలం కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత వ్యక్తీకరించడమే కాదు, ఒక రాష్ట్రము ముఖ్యమంత్రిగా వ్యవస్థపై అవమానకరమైన వ్యాఖ్య కూడా. ప్రజలు ఓటేసి ఎన్నుకున్న నేత, ఆయనే ఇంకొక వ్యక్తి దగ్గర ఉద్యోగం చేస్తున్నట్లు చెబితే ప్రజల ఓట్ల విలువ ఏమిటి? ప్రజాస్వామ్యంలో ప్రజలు రాజులు. ముఖ్యమంత్రి ప్రజల ఉద్యోగి. అలాంటి స్థానంలో ఉన్న వ్యక్తి తాను పార్టీ నేత దగ్గర ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పడం, రాజ్యాంగ పరంగా పౌరులందరికీ కలిగే నమ్మకాన్ని నాశనం చేస్తుంది.ఈ రోజుల్లో రాజకీయ నాయకులు తమ వ్యాఖ్యల ద్వారా రాజ్యాంగాన్ని అవమానించడంలో మొండిగా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు ప్రజాస్వామ్య వ్యవస్థను పాటించాల్సిన బాధ్యత ఉన్న నేతలే రాజ్యాంగాన్ని వ్యంగ్యంగా వ్యాఖ్యానించడం, స్వార్థ ప్రయోజనాల కోసం దాన్ని తారుమారు చేయడం, ప్రజల మనోభావాలను దెబ్బతీయడం అన్యాయమే కాదు, ప్రమాదకరమూ కూడా. దీనివల్ల యువతలో న్యాయం, చట్టం, రాజ్యాంగ వ్యవస్థల పట్ల అవగాహన తగ్గిపోతూ అవి బలహీనమవుతాయి.

నాయకులు తమ పదవికి తగిన విధంగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. వాళ్ళ మాటలు సామాన్య ప్రజలకు దిక్సూచి లాంటివి. ముఖ్యమంత్రి అయిన వ్యక్తి తాను వ్యక్తిగత రాజకీయ నాయకుని కింద ఉద్యోగిగా వ్యవహరిస్తానని చెబితే, అది నైతిక పతనానికి నిదర్శనం. మంత్రులు కూడా చట్టాన్ని తక్కువ చేస్తూ మాట్లాడితే అది ప్రజలలో చట్టాలపై గౌరవాన్ని తగ్గిస్తుంది.ఈ తరహా వ్యాఖ్యలు ప్రజలలో అసహనం కలిగిస్తున్నాయి. ఓటుతో నేతలను గెలిపించిన ప్రజలు, ఆ నేతల నుంచి పాలన చూస్తారో లేదో కానీ, అలాంటి వ్యాఖ్యలు మాత్రం వింటున్నారు. ఇది వారి మనోభావాలను దెబ్బతీసే అంశం. ఓటు వేసిన వారు ప్రశ్నించాలి – మీరు జైలుకు వెళ్లడానికి రెస్ట్ గా చూస్తారా? మీరు మీ పార్టీ నేత దగ్గర ఉద్యోగం చేస్తే ప్రజల అభిమానం ఏమైంది?వాస్తవంగా చూస్తే, చట్టాలు, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం వ్యవస్థలు ఒక నిర్దిష్ట లక్ష్యంతో ఏర్పాటు చేయబడ్డాయి. అవి ఎవరి సంపత్తి కాదు. నాయకులు మారొచ్చు కానీ వ్యవస్థలు నిలిచేలా ఉండాలి. కానీ ఒకవేళ నేతలే వ్యవస్థలను కించపరిచితే, ప్రజలు వాటిపై విశ్వాసం కోల్పోతే, అది పాలకుల అసమర్థతకు నిదర్శనం. ఈ నేపథ్యంలో, రాజకీయ నాయకులపై నియంత్రణ లేకుండా పోతే, ప్రజలే బాధపడాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి.ప్రజలు ఒక నాయకుడిని ఎన్నుకోవడంలో కేవలం మాటల వల్ల మాయమవకుండా, అతని వ్యవహార శైలిని, రాజ్యాంగంపై గౌరవాన్ని పరిశీలించాలి. చట్టాన్ని తక్కువ చేయడమా? అధికారంతో అహంకారమా? స్వచ్ఛమైన పాలన ఉన్నదా? ఇవన్నీ విశ్లేషించి ఓటు వేయాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో ఓటు ఒక గుణాత్మక ఆయుధం. దానిని ఉపయోగించి అసంబద్ధమైన వ్యాఖ్యలు చేసే నేతలను ప్రశ్నించాల్సిన అవసరం ఉంది.ఈ తరహా వ్యాఖ్యలు రాజ్యాంగ విలువలను, చట్టాలను, ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల గౌరవాన్ని కిందికి తీసుకువెళ్తున్నాయి. నేతల పదవులు, ప్రతిష్ఠలకు తగిన బాధ్యత ఉండాలి. మాటలకే మాన్యం ఉంటుంది. ప్రజల ప్రశ్నించే సామర్థ్యం లేకుంటే రాజకీయ వ్యవస్థ పతనమవుతుంది. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మీడియా, పౌరసంఘాలు స్పందించాలి. రాజ్యాంగాన్ని మించిన వారు ఎవరూ లేరు. చట్టాన్ని తక్కువ చేస్తూ మాట్లాడే వారికి ప్రజలే గుణపాఠం చెప్పాలి. ప్రజాస్వామ్యం మాటల్లో కాదు, మనసుల్లో ఉండాలి. మాటలతో నాశనం చేయాలనుకునేవారికి ప్రజలే సమాధానం కావాలి. చట్టాన్ని రెస్ట్‌గా చూసే వారికి ప్రజలు రెస్టు ఇవ్వాలి. రాజ్యాంగాన్ని ఉద్యోగంగా చూసే వారికి ప్రజలు ఉద్యోగం ఇవ్వకూడదు. బహుశా ఇదే నిజమైన ప్రజాస్వామ్యం.



మన్నారం నాగరాజు

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 25**



రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్లతో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు-భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 363లో బ్రేక్ డౌన్ వాహనాలను హైవే మొబైల్ వాహనాల ద్వారా క్లియర్ చేయాలని, రహదారుల మధ్యలో విద్యుత్ స్తంభాలను అవసరం మేరకు తొలగించాలని తెలిపారు. పట్టణంలోని వైన్షాపుల వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించి రహదారి వినియోగదారులకు అసౌకర్యాన్ని నివారించాలని, మిషన్ భగీరథ అధికారులు పైప్లైన్ మరమ్మత్తుల సమయంలో ముందస్తు సమాచారం అందించాలని, రహదారులపై కేజ్ వీల్స్ వినియోగాన్ని నిర్మూలించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మున్సిపల్ కమీషనర్లు తమ పరిధిలో కూరగాయల మార్కెట్ కోసం వెంటనే స్థలాన్ని గుర్తించాలని, రహదారులు, కూడళ్ళ వద్ద కూరగాయల విక్రయాన్ని నివారించి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు రహదారులపై అడ్డంకులు కలిగించే పశువుల యజమానులకు జరిమానా విధించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. భవనాలలో సెల్లార్ను పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించాలని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ అధికారులు ముందస్తు అనుమతి లేకుండా రహదారులపై ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించకూడదని తెలిపారు. జిల్లాలోని 4 నిర్దిష్ట ప్రదేశాలలో ఫుట్ఓవర్ వంతెలను నిర్మించాలని, మంచిర్యాల పట్టణం, నస్పూర్, క్యాతనపల్లి మున్సిపాలిటీ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, ఆబ్కారీ, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహాలకు భద్రత కల్పించాలి

**వెలుతురు న్యూస్, అచ్చంపేట జూన్ 25:**



వికారాబాద్ జిల్లా పుట్టపహాడ్ లో రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకుడు సంభు వెంకటరమణ, కొండూరు వెంకటేశ్వర్లు నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కొంతమంది దుండగులు పనిగట్టుకుని ఇలా ధ్వంసం చేయడం బాధాకరమైన విషయం అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఆర్యవైశ్య నాయకులు వెంకటరమణ కొండూరు వెంకటేశ్వర్లు జూలూరు సత్యనారాయణ నీల కుమారస్వామి, పంబలి బుచ్చయ్య, ఎండి రహీం శివాజీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# సారాకు బానిసైన ఆదివాసి చెంచు గిరిజన యువకుడు మృతి

**వెలుతురు న్యూస్ , అచ్చంపేట/అమ్రాబాద్ జూన్ 25:**



సారా రక్కసి కోరల్లో చిక్కి అంతరించి పోతున్న ఆదివాసి చెంచు గిరిజనులు సారా వలన వారి జీవితాలు మృత్యు ఒడిలోకి నెడుతుంది. నాటు సారా నిర్మూలనకు ప్రభుత్వం ఎంత కృషి చేసినా అమ్రాబాద్ ఏజెన్సీలో ఇది సత్ఫలితాలు ఇవ్వడం లేదు. నాటు సారాకు బానిసైన చెంచులు, గ్రామాల యువత మృత్యువాత పడుతుండగా, కొందరు అనారోగ్యాలకు గురవుతున్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మారుమూల ఏజెన్సీ చెంచు గ్రామమైన సార్లపల్లి లో 27 ఏళ్ళ పులిచెర్ల అంజయ్య బుధవారం సారా రక్కసికి బలయ్యాడు. అంజయ్యకు భార్య లింగమ్మతో పాటు 4 సం. రాల బాబు ఉన్నాడు. విచ్చల విడిగా గ్రామంలో నాటు సారా అమ్మకాలు జరుగుతున్నా పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామ యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క గ్రామాల నుండి గ్రామానికి భారీగా సారాయిను తరలించి అమ్మకాలు జరుపుతున్నారని వాపోతున్నారు. గతంలో గ్రామంలో సారా కారణంగా చెంచు మహిళపై అత్యాచారం జరిగిన సందర్భం, యువకులు మృతి చెందిన ఘటనలు ఉన్నా అధికారులు నాటు సారా నిర్మూలనకు చిత్త శుద్ధి చూపడం లేదని వాపోతున్నారు. అంతరించే దశలో ఉన్న చెంచులను సారా బారీ నుండి రక్షించి ఆదుకోవాలని ఆదివాసి చెంచు గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.


# మెట్రో రైలులో పొగ.. ప్రయాణికులకు ఇబ్బందులు




**ముంబై, జూన్25 ( వెలుతురు):**

మెట్రో కోచ్‌లోకి దట్టమైన పొగ రావడంతో ప్రయాణికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ఊపిరాడక దగ్గుతో విలవిల్లాడారు. ముఖాలకు అందుబాటులో ఉన్న క్లాత్‌లు, మాస్కులు అడ్డుపెట్టుకున్నారు. ఏం జరుగుతోందో తెలియని అయోమయం, గందరగోళం చెలరేగింది. ముంబై బోరివలి ఏరియాలోని దేవిపద మెట్రో స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవేపై ఒక ప్రైవేటు బస్సు మంటల్లో చిక్కుకోవడం, అదే సమయంలో దేవిపద మెట్రో స్టేషన్‌లో రైలు ఆగడంతో పొగలు ఒక్కసారిగా కోచ్‌లోకి ప్రవేశించడంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. సంఘటన వివరాల ప్రకారం, దేవిపద మెట్రో స్టేషన్‌కు పక్కనే ఆపి ఉన్న ఖాళీ బస్సు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది. దీంతో మెట్రో సిబ్బంది వెంటనే అప్రమత్తమై మంటలను చల్లార్చడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే, మెట్రో స్టేషన్ కిందనున్న రోడ్డుపై బస్సు పార్కింగ్ చేసి ఉండటంతో దట్టమైన పొగలు వెలువడ్డాయి. అదే సమయంలో మెట్రో రైలు ఆగడం, తలుపులు తెరుచుకోవడంతో ఒక్కసారిగా పొగలు కోచ్‌లోకి ప్రవేశించాయి. యోగేష్ నామ్‌జోషి అనే ప్రయాణికుడు ఇందుకు సంబంధించిన 50 సెకన్ల వీడియోను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశాడు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌కు వీడియోను ట్యాగ్ చేశాడు. ఈ ఘటనపై మహా ముంబై మెట్రో ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ విచారం వ్యక్తం చేసింది. రైలులో అగ్నిప్రమాదం కానీ, ప్రమాదం కానీ జరగలేదని తెలిపింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నట్టు పేర్కొంది.

# రైతు భరోసా ఎందుకు సంబరాలు : డీకే అరుణ



**హైదరాబాద్, జూన్25 ( వెలుతురు):**

స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. బుధవారం నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తన అజెండాను దేశంపై రుద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఖ్యాతిని చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తి ఏంటో పాకిస్థాన్‌కి చూపించామని తెలిపారు. ప్రధానిని విమర్శించే సీఎం రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ గురించి ముందుగా మాట్లాడాలని ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం - 2025 తీసుకొచ్చిన కేంద్ర మంత్రి గడ్కరీ గారికి ధన్యవాదాలు

- ప్రమాదం జరిగిన వారం రోజుల్లోపు ఒక్కో బాధితుడికి 1.5 లక్షల ఆర్థిక పరిమితి వరకు నగదు రహిత చికిత్స..
- ఆయుష్మాన్ భారత్ పీఎం - JAY కింద ఎంప్యానల్ అయిన ప్రతి ఆసుపత్రిలో పథకం వర్తింపు..
- ప్రమాద సమాచారం పై పోలీసులు వెంటనే స్పందించాలి ప్రమాద వివరాలు E-DAR లో నమోదు చేయాలి.
- రోడ్డు ప్రమాద బాధితులకు క్యాష్ లెస్ ట్రీట్మెంట్ పథకం పై ప్రతి పోలీస్ స్టేషన్ లో అవగాహన కల్పించాలి.
- రవాణా శాఖ, పోలీస్ ,హెల్త్ అండ్ మెడికల్, ఇన్సూరెన్సన్, NIC లు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకోవాలి
- రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం అమలు పై సన్నాహక సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 25:**

మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 162 ప్రకారం భారత ప్రభుత్వం "రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం, 2025"ను ప్రారంభించింది. ఈ పథకం తెలంగాణ లో అమలు పై రవాణా, పోలీస్, హెల్త్, ఇన్సూరెన్స్, NIC, విభాగాల అధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్ లో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ పథకంలో ప్రధానమైన అంశాలు

రోడ్డు ప్రమాదాల బాధితులకు, వారి బీమా స్థితితో సంబంధం లేకుండా, ప్రమాదం జరిగిన మొదటి 7 రోజుల్లోపు, ఒక్కో బాధితుడికి 1.5 లక్షల ఆర్థిక పరిమితి వరకు తక్షణ మరియు నగదు రహిత వైద్య చికిత్స అందించడం ఈ పథకం లక్ష్యం.ఈ పథకం వర్తించే వారు రోడ్డు ప్రమాద బాధితుడు ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు ఆసుపత్రిలో చేరాల్సి ఉంటుంది.ఆయుష్మాన్ భారత్ PM-JAY కింద ఎంప్యానెల్డ్ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందించబడుతుంది. NHA ద్వారా నియమించబడిన ఇతర సౌకర్యాలు కలిగి ఉంటాయి. ప్రమాద బాధితుడి వివరాలు సజావుగా డేటా మార్పిడి కోసం e-DAR (ఎలక్ట్రానిక్ వివరణాత్మక ప్రమాద నివేదిక) మరియు TMS (లావాదేవీ నిర్వహణ వ్యవస్థ) ద్వారా అమలు చేయబడుతుంది. ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని సమీపంలోని నియమించబడిన ఆసుపత్రికి తీసుకువెళ్ళవచ్చు. e-DAR ID & TMS రోగి రిజిస్ట్రేషన్ ఎంటర్ చేస్తారు.అత్యవసర చికిత్స వెంటనే ప్రారంభమవుతుంది. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు ఎవరైనా ప్రమాదం గురించి 112 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. బాధితుడిని సమీపంలోని నియమించబడిన ఆసుపత్రికి తరలించడానికి 108 అంబులెన్స్ పంపించబడుతుంది. అక్కడి నుండి బాధితుడిని నాన్-డిజిగ్నేటెడ్ ఆసుపత్రికి తీసుకెళ్తే వెంటనే ప్రాథమిక చికిత్స అందించబడుతుంది.తరువాత సమీపంలోని ఎన్ప్యానెల్ ఆసుపత్రికి బదిలీ చేయబడుతుంది.

మోటార్ వెహికిల్ ఆక్సిడెంట్ ఫండ్ నుండి ఈ క్లెయిమ్ అమౌంట్ సెటిల్ చేయబడుతుంది.బీమా చేయబడిన మరియు బీమా చేయని/"హిట్ అండ్ రన్" వాహనాలకు ప్రత్యేక ఖాతాలు ద్వారా క్లెయిమ్ సెటిల్ చేయబడుతుంది.పోలీసులు రోడ్డు

ప్రమాద సమాచారం వస్తె వెంటనే స్పందించాలి.ప్రమాద వివరాలను e-DARలో నమోదు చేయాలి. e-DAR రోగి IDని రూపొందించి షేర్ చేయాలి.24 గంటల్లోపు ప్రమాద చట్టబద్ధతను ధృవీకరించాలి ప్రమాద ధృవీకరణ ఆధారంగా క్లెయిమ్ అర్హతను ఆమోదించాలి. ఆసుపత్రులు డబ్బులు చెల్లింపు తో సంబంధం లేకుండా తక్షణ చికిత్స అందించాలి.డిశ్చార్జ్ అయిన తర్వాత సంబంధిత రాష్ట్ర ఆరోగ్య సంస్థ (SHA)కి క్లెయిమ్ ఫారమ్‌లను సమర్పించాలి.ట్రాకింగ్ మరియు మ్యాపింగ్ కోసం e-DAR మరియు TMS వ్యవస్థలతో సహకరించాలి.జిల్లా స్థాయిలో అమలును జిల్లా మేజిస్ట్రేట్/కలెక్టర్ పర్యవేక్షిస్తారు.పోలీసులు, ఆసుపత్రుల అత్యవసర సేవల మధ్య సమన్వయం చేసుకోవాలి.

ఆసుపత్రులు సమర్పించిన క్లెయిమ్‌లను ప్రాసెస్ చేయాలి.రాష్ట్ర మరియు జిల్లా రోడ్డు భద్రతా కమిటీలు పథకం అమలు మరియు పనితీరును పర్యవేక్షించాలి. ఫిర్యాదులను జిల్లా స్థాయి ఫిర్యాదు అధికారికి దాఖలు చేయవచ్చు.రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి వరకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదుల హెల్ప్‌లైన్: 14555 (NHA) కి చేయవచ్చు. జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలి..

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం తీసుకొచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారికి ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఎవరు చనిపోకుండా ఉండడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది. దీనిపై కింద స్థాయి పోలీస్ అధికారులకు ఇతర విభాగాల అధికారులకు సామాన్య ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ పథకం విజయవంతం కావడానికి రవాణా ,పోలీస్ ,హెల్త్ ,ఇన్సూరెన్స్ ,NIC విభాగాలు కలిసి జిల్లా ,రాష్ట్ర స్థాయిలో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇస్తే తమ మీద కేసులు అవుతాయనే భయం ఉండేదని అది అపోహ మాత్రమే అని తెలిపారు. ప్రమాదాలు జరగగానే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమీక్షా సమావేశంలో రోడ్డు ప్రమాద బాధితులకు వెంటనే చికిత్స అందించేలా అన్ని సౌకర్యాలతో మరిన్ని ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఈ పథకం పై అవగాహన కల్పించాలని డీజీపీ జితేందర్ ను ఆదేశించారు. మన జీవితంలో రోడ్డు ప్రమాదాల నుండి ఒక ప్రాణం రక్షించిన గొప్ప సంతృప్తి ఇస్తుందని ఇది ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. ఇది సామాజిక బాధ్యతగా అధికారులు వ్యవహరించాలని సూచించారు. ఈ పథకం పై సమాచార ప్రసార శాఖ ప్రత్యేక కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. పేదల్లో పేదలను రక్షించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని వెల్లడించారు. ఈ పథకం విజయవంతం కావడానికి అన్ని విభాగాల అధికారులు ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

సమీక్షా సమావేశంలో డీజీపీ జితేందర్ ,అహ్మద్ నదీమ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, క్రిస్టినా జడ్ చొంగ్తు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫర్ ప్రిన్సిపల్ సెక్రటరీ,షాట్ చైర్మన్ శివసేన రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జేటిసి లు ,యూనిసెఫ్ ,NIC ప్రతినిధులు ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఐటీబీపీ వీరులు భారతదేశ శక్తి ప్రతీకలు

- అత్యంత క్లిష్ట ప్రాంతాల్లో విధులు నిర్వహించడం భేష్...
- ఐటీబీపీ ధైర్యసాహసాలను, కష్టాలను, సేవలను విస్మరించబోం
- సైనికులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మధ్యప్రదేశ్ లోని శివపురి క్యాంపస్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి



**మధ్యప్రదేశ్ వెలుతురు జూన్ 25:**

ఇండో టిబెటిన్ బోర్డర్ పోలీసులు(ఐటీబీపీ) భారతదేశ శక్తికి ప్రతీకలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. ఐటీబీపీ వీరుల ధైర్యాల్ని మర్చిపోలేమని, వారి కష్టాలను విస్మరించలేమని, వారి సేవలను తక్కువగా అంచనా వేయలేమని చెప్పారు. వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు క్రుషి చేస్తున్నామని చెప్పారు.బుధవారం రోజున మధ్యప్రదేశ్ లోని శివపురిలోని ఐటీబీపీ క్యాంపస్ కు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. జబల్పూర్‌లోని 29వ బెటాలియన్‌కు చెందిన జవాన్ల కోసం నూతనంగా నిర్మించిన 105 నివాస గృహాలను, కమ్యూనికేషన్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ (CITI)లో 360 మంది సామర్థ్యం గల జవాన్ బ్యారక్కు్లు, 38 కొత్త నివాస గృహాలను మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మానే మహారాజ్ ఐజీ ట్రైనింగ్ ఐటిబిపి, మహేశ్ కలావట్ డీఐజీ శివపురి ఐటిబిపి, శివపురి నియోజకవర్గ ఎమ్మెల్యే దేవేందర్ జైన్, గాయత్రి శరణ్ శివపురి నగరపాలక సంస్థ అధ్యక్షురాలు మరియు పలువురు ఐటిబిపి ఉన్నతాధికారులువారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులు అర్పించారు. ఐటీబీపీ సైనికులు త్యాగాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. వారి స్పూర్తి ప్రజల గుండెల్లో ప్రతిసారీ ప్రతిధ్వనిస్తూనే ఉంటుందన్నారు. ఐటీబీపీ సైనికులు గౌరవంగా, సౌకర్యంగా జీవించాలనే సంకల్పం తో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుల సాధనకు కృషి చేసిన అన్ని శాఖలు, ఇంజినీర్లు, ఆర్కిటెక్టు, ప్లానర్లు, కార్మికులందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...శివపురిలోని టెలికాం బెటాలియన్ మన దేశ సాంకేతిక శక్తికి, సరిహద్దు భద్రతలో కీలక కేంద్రం. అంతకుమించి హిమాలయ పర్వతాలలో ధైర్యసాహసాలతో దేశాన్ని రక్షిస్తున్న ఐటీబీపీ వీరుల మధ్య నిలబడి ఉండటం సంతోషంగా ఉంది. వాస్తవానికి ఐటీబీపీ ఒక ప్రత్యేకమైన దళం. లడఖ్ నుండి అరుణాచల్ ప్రదేశ్ వరకు ఆక్సిజన్ తక్కువగా ఉండే ఎత్తుల్లో కూడా మన హిమవీరులు అత్యుత్తమ సేవలను అందిస్తున్నారు. ఐటీబీపీ వీరులు దేశ ప్రహరీలే కాదు %-% భారతదేశ సంకల్పానికి, నైతికతకు, శక్తికి ప్రతీకలుగా నిలుస్తున్నారు. "శౌర్యం, దృఢత్వం, కర్మనిష్ఠ" అనే మోటో (ధ్యేయం)కు ఐటీబీపీ వీరులు నిజమైన అర్థాన్ని తీసుకొచ్చారు. దేశ సరిహద్దుల సంరక్షణలో, అంతర్గత భద్రతా విధుల్లో, విపత్తు నిర్వహణలో అపూర్వ సేవలందిస్తున్నారు.సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్"లో భాగంగా ప్రధాని మోడీ నేతృత్వంలో, హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో సెంట్రల్ అర్మేడ్ పోలీస్ ఫోర్సెస్ %జ్రూఖీ% (సీఏఎఫ్)లను ఆధునీకరించడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నాం.సాధారణ ప్రజలు వెళ్లడానికి వెనకాడే ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఎత్తైన ప్రదేశాల్లో, హిమపాత ప్రభావిత ప్రాంతాల్లో, అత్యంత క్లిష్టమైన ప్రాంతాల్లో సేవలందిస్తున్న మీ ధైర్యసాహసాలను మర్చిపోలేం, మీ కష్టాలను విస్మరించలేం, మీ సేవలను తక్కువగా అంచనా వేయబోం.





ఈ నేపథ్యంలో ఆధునిక శిక్షణా పరికరాలు, ఆధునిక నిఘా పరికరాలు, అత్యాధునిక రవాణా మాధ్యమాలు, పటిష్టమైన కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మన సైనికులను ఎప్పటికీ విస్మరించబోమని వారి సమస్యల్ని పరిష్కరిస్తాం. ఐటీబీపీ సైనికులు అదే ఉత్సాహంతో, ధైర్యంతో దేశానికి సేవలందిస్తూ మరింత ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షిస్తున్నాను.

# ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా బలపడే విధంగా చర్యలు తీసుకుంటాం

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జూన్ 25:**

ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా బలపడే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, బుధవారం ఆదిలాబాద్ గాంధీ పార్క్ ఆవరణలోని భీమన్న దేవుడి ఆలయ కోసం ప్రత్యేక రూ: 3.50 లక్షల నిధులతో నిర్మించనున్న షెడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆలయ అభివృద్ధి తోపాటు ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు. శివ శివయ్య, రాము, నారాయణ, శివ.. జోగు రవి ఆకుల ప్రవీణ్. రాందాస్ రాజన్న తదితరులు ఉన్నారు




# కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు : కవిత



**హైదరాబాద్, జూన్25 ( వెలుతురు):**

మాజీ సీఎం కేసీఆర్ దమ్ము గురించి మాట్లాడే అర్హత సీఎం రేవంత్‌రెడ్డికి లేదని.. ఆయన దమ్మేంటో కాంగ్రెస్ పెద్దలకు తెలుసునని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంకతం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.

# యువతకు ఆర్యజనని మంచి అవకాశం

**హైదరాబాద్, జూన్25 ( వెలుతురు):**

దివ్యమైన సంతానం కోరుకునే దంపతులకు రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో మార్గనిర్దేశం చేస్తున్న ఆర్య జనని యువతకు స్కాలర్ షిప్పులు అందించేందుకు మరోసారి ముందుకు వచ్చింది. ఇందుకోసం18 నుంచి 30 సంవత్సరాల లోపు యువతీ యువకులకు జాతీయస్థాయి ఆన్‌లైన్ స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించనుంది. స్వామి వివేకానంద ప్రాక్టికల్ వేదాంత, జ్ఞాన యోగ ప్రసంగాల ఆధారంగా రూపొందించిన నాలెడ్జ్ స్ట్రెంత్ అనే పుస్తకంపై టెస్ట్ నిర్వహించనుంది. మాక్ టెస్ట్ జూలై 20న జరగనుంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఆర్యజనని వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డాక్టర్ అనుపమ రెడ్డి తెలిపారు. మెయిన్ క్విజ్ ఆగస్టు మూడున జరగనుంది. విజేతలైన 150 మంది యువతీ యువకులకు ఆకర్షణీయ స్కాలర్షిప్పులు అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8977863881 నెంబర్ కు వాట్సాప్ చేయాలని సూచించారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం లోని వివేకానంద హెల్త్ సెంటర్‌లో సేవలందిస్తున్న ప్రత్యేక వైద్యుల బృందం 2018 సంవత్సరంలో ఆర్యజనని ప్రారంభించింది. అనేక మంది ఉత్సాహవంతులైన, సేవాభావతత్పరులైన వైద్యులు, యోగా నిపుణులు, క్లినికల్ సైకాలజిస్టులు, సాఫ్ట్‌వేర్ నిపుణులు, గాయకులు ఆర్యజనని బృందంలో ఉన్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా గత 5 సంవత్సరాలుగా, ఆర్యజనని సంస్థ, కాబోయే తల్లి తండ్రులకు "స్పృహతో కూడిన గర్భధారణ, పేరెంటింగ్" గురించి అవగాహన కల్పించే విధంగా ఆఫ్ లైన్, ఆన్ లైన్ వర్క్ షాప్ లు నిర్వహిస్తోంది. ఇది గర్భిణీ స్త్రీలు, వారి శిశువుల శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన కార్యక్రమం. యోగా, ధ్యానం, బేబీ బాండింగ్ టెక్నిక్స్, ఆత్మీయ గానం, ప్రెగ్నెన్సీ లైఫ్ స్టైల్ తదితర అంశాలతో కూడిన ఈ 3గంటల వర్క్ షాప్ ఆధ్యాత్మికత, ఆధునిక విజ్ఞానంతో కూడిన అద్భుతమైన మేళవింపు. కడుపులో పెరుగుతున్న శిశువు యొక్క శారీరక, భావోద్వేగ, మేధోపరమైన, ఆధ్యాత్మిక ఉన్నతికి ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగపడుతుంది.

# డ్రగ్ కేసులో మాజీ మంత్రి అరెస్టు

**పంజాబ్, జూన్25 ( వెలుతురు):**



పంజాబ్ రాష్ట్రానికి సంబంధించిన 2021 నాటి డ్రగ్స్ కేసులో శిరోమణి అకాలీదళ్ సీనియర్ నాయకుడు, ఆ రాష్ట్ర మాజీ మంత్రి విక్రమ్ సింగ్ మజీతియా అరెస్టయినట్లు తెలుస్తోంది. బుధవారం తెల్లవారుజామున విజిలెన్స్ అధికారులు అమృత్‌సర్‌లోని మజీతియా నివాసంలో ఆకస్మిక సోదాలు చేశారు. విక్రమ్ మజీతియా శిరోమణి అకాలీదళ్ పార్టీ అధ్యక్షుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌కు సొంత బావ. ఆయన గతంలో పంజాబ్ రాష్ట్రమంత్రిగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆయన భార్య గనీవే కౌర్ మజీతియా ఎమ్మెల్యేగా ఉన్నారు. 2021 నాటి డ్రగ్స్ కేసులో విక్రమ్ మజీతియా నిందితుడిగా ఉన్నారు. ఈ కేసు దర్యాప్తు చేపట్టిన సిట్.. మజీతియాకు, ఆయన కుటుంబానికి సంబంధించిన కంపెనీల్లో అక్రమ లావాదేవీలు జరిగినట్లు గుర్తించింది. ఈ క్రమంలో ఇవాళ విజిలెన్స్ బ్యూరో అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మజీతియా ఇంటిపైకి రైడింగ్‌కు రావడం స్థానికంగా సంచలనం రేపింది. ఈ సందర్భంగా మజీతియా, మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. కేసులో ఎవరినైనా అరెస్ట్ చేశారా..? అన్న ప్రశ్నకు అమృత్‌సర్ ఆర్పీఎస్ సంధూ అవునని చెప్పారు. అరెస్టయిన వాళ్లను ఇక్కడ నుంచి తీసుకెళ్లామని తెలిపారు. ప్రస్తుతం ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని అన్నారు.

## లబ్ధిదారుల నుంచి లంచం తీసుకునే దారిద్ర్యం నాకు లేదు : జమీర్‌అహ్మద్‌ఖాన్

**బెంగళూరు, జూన్25 ( వెలుతురు):**

పేదలకు కేటాయించే ఇళ్ల లబ్ధిదారులనుంచి లంచం తీసుకునేంతటి దరిద్రం తనకు రాలేదంటూ.. గృహ నిర్మాణశాఖ మంత్రి జమీర్‌అహ్మద్‌ఖాన్ మండిపడ్డారు. బెంగళూరులో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లబ్ధిదారుల నుంచి తాను లంచం తీసుకున్నట్టు నిరూపిస్తే స్వచ్ఛందంగా రాజీనామా చేస్తానన్నారు. తన శాఖలో అవినీతికి తావు లేదన్నారు. ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ ఆరోపణలపై విచారణ జరుపుతామని, ఎమ్మెల్యేతోనూ మాట్లాడతానన్నారు. బీఆర్ పాటిల్ ఎక్కడా మంత్రి లంచం తీసుకున్నారని ఆరోపించలేదన్నారు. ఏ పంచాయతీలోనైనా అటువంటి సంఘటన జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. ఎమ్మెల్యే బేళూరు గోపాలకృష్ణ తన రాజీనామా కోరారని, అయితే లంచం తీసుకున్నట్లు నిరూపిస్తే తానే పదవి వదులకుంటానన్నారు. అనవసర ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# పటాన్‌చెరు నియోజకవర్గం జిన్నారంలో రైతుల సంబరాలు.

### ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ రైతులకు రైతు భరోసా అందించాం

### తెలంగాణ ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన "కాట"

### భారీ ర్యాలీ, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు వెలుతురు జూన్ 25:**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని అర్హులైన రైతులకు రైతు భరోసా నిధులు విజయవంతంగా జమ కావడాన్ని పురస్కరించుకుని, జిన్నారం గ్రామంలో రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి





చిత్రపటానికి పాలభిషేకం చేసిన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "రైతుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమణి, ఇచ్చిన మాట ప్రకారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి అర్హులైన రైతుకు రైతు భరోసా నిధులు అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుం దన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారికి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, KSG యువసేన సభ్యులు పాల్గొన్నారు.



# కొంప ముంచుతున్న గ్రూప్ రాజకీయాలు





**వరంగల్, జూన్25 ( వెలుతురు):**

కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని.. వారు ఏకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. రాజయ్య ఆరోపణల తర్వాత గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ లో జనగామ జిల్లాలోని స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యుడు కడియం శ్రీహరి అనుచరులు ప్రభుత్వ భూమి కబ్జాకు పాల్పడ్డారని.. ఘన్ పూర్ ప్రాంతంలోని శివుని పెల్లి పరిధిలో సర్వే నెంబర్ లోని 46 లో ఉన్న 34 ఎకరాల భూమిని కడియం శ్రీహరి అనుచరులు కబ్జా చేశారని ఇటీవల మాజీ ఎమ్మెల్యే రాజయ్య ఆరోపించారు. అంతేకాదు అధికారులకు సమాచారం కూడా అందించారురాజయ్య ఈ భూ వ్యవహారంపై విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. కడియం శ్రీహరి అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నదని.. వారు ఏకంగా ప్రభుత్వ భూములను ఆక్రమించి విక్రయిస్తున్నారని ఆరోపించారు. రాజయ్య ఆరోపణల తర్వాత గులాబీ పార్టీకి అనుకూలంగా పనిచేసే సోషల్ మీడియా హ్యాండిల్స్ లో కడియం శ్రీహరి అనుచరుల భూ బాగోతంపై ఆధారాలతో సహా ప్రచారం చేశారు. అయితే ఈ వ్యవహారంపై ప్రభుత్వం తీవ్రంగా దృష్టి సారించింది.. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో.. ఆదివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, సర్వేయర్ నరేష్ క్షేత్రస్థాయికి వెళ్లారు. సర్వే నెంబర్ 46 లో కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా కడియం శ్రీహరి అనుచరులుగా చెబుతున్న వ్యక్తులు ఏర్పాటుచేసిన రాతి స్తంభాలను తొలగించారు.. ఆ తర్వాత హద్దులను రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, సర్వేయర్ నరేష్ పరిశీలించారు. ఈ సమయంలో కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు అక్కడికి చేరుకున్నారు. అధికారులను నిలువరించే ప్రయత్నం చేశారు. అయితే వారు ఏమాత్రం తగ్గకుండా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్టు తెలుస్తోంది..ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు పెరిగిపోయాయి. ముఖ్యంగా దేవాదాయ శాఖ మంత్రి సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్యే కొండా మురళి కొంతమంది ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అందులో కడియం శ్రీహరి కూడా ఉన్నారు. కడియం శ్రీవారి పై మురళి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడుతున్నాడని, అన్యాయాలు చేస్తున్నాడని ఆయనపై విమర్శలు చేశారు. ఈ విమర్శలు చేసిన రెండు రోజుల్లోనే కడియం శ్రీహరి అనుచరుల భూ వ్యవహారం వెలుగులోకి రావడం విశేషం. అంతేకాదు ఈ భూమిని స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులపై ప్రభుత్వం నుంచి ఒత్తిడి రావడం విశేషం. అయితే వీటి వెనుక బలమైన శక్తి ఉందని.. అందువల్లే కడియం శ్రీహరి అనుచరుల వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయని స్థానికులు చర్చించుకుంటున్నారు. అయితే ఈ సంఘటన తర్వాత కడియం శ్రీహరి ఎలా స్పందిస్తారు? ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? అనే ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయితే.. ఆ స్థాయిలో కబ్జా చేస్తుంటే అధికారులు ఇన్ని రోజులపాటు ఏం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మీడియాలో వెలుగులోకి వచ్చిన తర్వాత ఇప్పుడు ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవడం ఏంటని స్థానికులు మండిపడుతున్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక - ప్రధాన పార్టీల కసరత్తు...!

**హైదరాబాద్, జూన్25 ( వెలుతురు):**




రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతి చెందటంతో .జూబ్లీహిల్స్ స్థానానికి బైపోల్ రానుంది. అయితే ఈ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తుండగా మరోవైపు కాంగ్రెస్, బీజేపీలు కూడా పాగా వేసే దిశగా కసరత్తు చేసే పనిలో పడుతున్నాయి.రాష్ట్రంలో మరోసారి ఉపఎన్నిక రాబోతుంది. ఇప్పటికే రాజకీయాలు రసవత్తరంగా సాగుతుండగా.. ఈ బైపోల్ తో మరో లెవల్ కి వెళ్లే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. కాంగ్రెస్ సర్కార్ పై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెబుతుంటే అలాంటి పరిస్థితే లేదంటోంది కాంగ్రెస్. ఇదే టైమ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లను టార్గెట్ చేస్తూ బీజేపీ నేతలు వాయిస్ పెంచుతున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మాగంటి గోపినాథ్ విజయం సాధించారు. అయితే అనారోగ్యంతో ఆయన ఇటీవలే మృతి చెందారు. దీంతో ఈస్థానానికి ఉపఎన్నిక రావటం ఖాయమైపోయింది. రాబోయే రోజుల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంటుంది.జూబ్లీహిల్స్ స్థానానికి ఉపఎన్నిక రానున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు పోరుకు సిద్ధమయ్యే పనిలో పడుతున్నాయి. ముఖ్యంగా ఈ సిట్టింగ్ సీటును కాపాడుకోవటం బీఆర్ఎస్ పార్టీకి అతిపెద్ద సవాల్ గా మారనుంది. ఇందుకోసం ఆ పార్టీ అధినాయకత్వం అప్పుడే కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. మాగంటి గోపినాథ్ భార్యకు టికెట్ ఇవ్వటమా..? లేక మరో నాయకుడిని తెరపైకి తీసుకురావటమా అనే విషయంపై మల్లగుల్లాలు పడుతోంది. పీజేఆర్ కుమారుడైన విష్ణువర్ధన్ రెడ్డితో పాటు రావుల శ్రీధర్ రెడ్డి పేర్లు కూడా తెరపైకి వస్తున్నాయి. అన్ని కోణాల్లో పరిశీలించి అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఆ పార్టీ అధినాయకత్వం భావిస్తోంది.ఇక అధికార కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతలు అప్పుడే ఉపఎన్నికపై రియాక్ట్ అవుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అజహరుద్దీన్ మరోసారి బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇదే విషయంపై తాజాగా మాట్లాడిన ఆయన రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని స్పష్టం చేశారు.ఇక ఇదే టికెట్ పై మరో నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఆశలు పెంచుకుంటున్నారు. అజహరుద్దీన్ కు టికెట్ రాకపోతే . తన పేరును పరిశీలించాలని కోరుతున్నారు. ఈసారి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని చెబుతున్నారు. వీరిద్దరే కాకుండా మరికొంత మంది నేతలు కూడా ప్రయత్నాలు చేసే చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక బీజేపీకి కూడా ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన లంకెల దీపక్రెడ్డి మరోసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. వీరేకాకుండా కీర్తిరెడ్డి, డాక్టర్ పద్మ వీరపనేని పేర్లు తెరపైకి వస్తున్నాయి. ఇక బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మి కూడా పోటీపై ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.మూడు ప్రధాన పార్టీల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు ఎంఐఎం పోటీపై ఆసక్తి నెలకొంది. ఈ నియోజకవర్గంలో మైనార్టీల ఓట్లు ఎక్కువగానే ఉంటాయి. దీంతో సొంతంగా అభ్యర్థిని నిలుపుతుందా ? లేక అధికార కాంగ్రెస్ తో పొత్తుకు సిద్ధమంటుందా అనే చర్చ కూడా వినిపిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఇక్కడ పోటీ చేయలేదు. మరీ ఈసారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది కూడా ఆసక్తికరంగా మారింది..!జూబ్లీహిల్స్నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి.

https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్

మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించారు.




## భారీ సినిమా నుంచి శ్రీలీల అవుట్

ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫీస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటిస్తుంది ఈ అమ్మడు. అలాగే అక్కినేని అఖిల్ హీరోగా నటిస్తున్న లెనిన్ అనే సినిమాలోనూ హీరోయిన్ గా నటిస్తుంది. మొన్నామధ్య ఈ సినిమా నుంచి పోస్టర్ ను కూడా విడుదల చేశారు. అయితే ఇప్పుడు అఖిల్ సినిమా నుంచి శ్రీలీల తప్పుకుందని తెలుస్తుంది.



## ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్ళు ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.

## టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ



ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ఫ్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ .. పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా ఆలస్యమయ్యింది. ఇక ఇప్పుడు జూలై నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు. భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు.



## పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా



టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకొచ్చారు.

## గంగూలీ బయోపిక్‌లో రాజ్‌కుమార్

### సినిమా ఎప్పుడు ప్రారంభమంటే..?

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ జీవిత చరిత్ర ఆధారంగా ఓ బయెపిక్ రాబోతున్న విషయం తెలిసిందే. ఈ బయెపిక్‌కి సంబంధించి తాజాగా అప్‌డేట్ వచ్చింది. గత కొన్నేళ్లుగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. గంగూలీ పాత్రలో ఎవరు నటిస్తారనే దానిపై రణ్‌బీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా వంటి పలువురు నటుల పేర్లు వినిపించాయి అయితే చివరిగా ఆ అవకాశం బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావుకి దక్కింది. గంగూలీ బయోపిక్‌లో రాజ్ కుమార్ రావుని చిత్రయూనిట్ ఖరారు చేసినట్లు తెలుస్తుంది. దీనిపై అధికారిక ప్రకటన రావడమే తరువాయి. మరోవైపు ఈ ప్రాజెక్ట్ గురించి సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ, తన బయోపిక్ పనులు వేగంగా జరుగుతున్నాయని, 2026 జనవరిలో షూటింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. అదే ఏడాది డిసెంబర్‌లో సినిమా విడుదల కావచ్చుని కూడా ఆయన పేర్కొన్నారు. రాజ్‌కుమార్ రావు తన పాత్రను పోషించడం పట్ల తాను సంతోషంగా ఉన్నానని, సినిమాకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గంగూలీ చెప్పారు. రాజ్‌కుమార్ రావు కూడా ఈ పాత్రపై తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. గంగూలీ గారి బయోపిక్‌లో నటించడం అనేది చాలా పెద్ద బాధ్యత. కాస్త ఆందోళనగా ఉంది, కానీ చాలా సరదాగా కూడా ఉంటుందని అనుకుంటున్నాను" అని ఆయన తెలిపారు. గంగూలీ బెంగాలీ కావడంతో, ఆ భాషను నేర్చుకుంటున్నానని, తన భార్య పత్రలేఖ (ఆమె బెంగాలీ) సహాయం తీసుకుంటున్నానని రాజ్‌కుమార్ రావు వెల్లడించారు. ఇది పాత్రకు మరింత సహజత్వాన్ని తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విక్రమాదిత్య మోత్వానే దర్శకత్వంలో, లవ్ ఫిల్మ్స్ పతాకంపై ఈ చిత్రం నిర్మితం కానుంది. ఈ బయోపిక్‌లో గంగూలీ బాల్యం, క్రికెట్ ప్రస్థానం, కెప్టెన్‌గా ఆయన ఎదుర్కొన్న ఒడిదుడుకులు, వ్యక్తిగత జీవితంలోని కీలక ఘట్టాలను చూపించనున్నారు. రాజ్‌కుమార్ రావు వంటి విలక్షణ నటుడు గంగూలీ పాత్రలో నటించడం సినిమాపై అంచనాలను పెంచుతోంది. గంగూలీ క్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. భారత్ తరపున అతడు 113 టెస్టులు మరియు 311 వన్డేలు ఆడాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్ అయిన గంగూలీ అంతర్జాతీయ కెరీర్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 18,575 పరుగులు చేశాడు. 2008లో క్రికెట్ నుంచి రిటైర్ అయిన అనంతరం బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా.. తరువాత భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తించాడు.



## రాయదుర్గంలో యువతి అనుమానాస్పద మృతి



**హైదరాబాద్,జూన్25 ( వెలుతురు):**
రాయదుర్గంలో ఓ యువతి ఓయో హోటల్లో యువతి సూసైడ్ చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం... నల్లగండ్లలో నివాసం ఉంటున్న అనూష (26) బ్యూటీషియన్‌గా పనిచేస్తున్నారు. అనూషకు పెళ్లి జరిగినప్పటికీ భర్తతో విభేదాలు తలెత్తాయి. దీంతో భర్త నుంచి విడిపోయిన యువతి.. తల్లిదండ్రుల వద్దనే ఉంటోంది. వారిని చూసుకుంటూ బ్యూటీషియన్‌గా విధులు నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఈనెల 22న సాయంత్రం ఆరు గంటల సమయంలో స్నేహితుల వద్దకు వెళ్తున్నట్లు యువతి తల్లిదండ్రులకు చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. అయితే రాత్రి గడిచినప్పటికీ అనూష ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆమెకు ఫోన్ చేసినప్పటికీ స్పందించకపోవడంతో యువతి కోసం గాలించడం మొదలుపెట్టారు. బంధువులను ఫోన్ చేసి అనూష గురించి ఆరా తీశారు. అయితే ఎవరూ రాలేదని చెప్పడంతో వారు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే రాయదుర్గంలోని క్యాబిన్ ఓయో లాడ్జ్‌లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది అనూష. ఈ విషయాన్ని ఓయో లాడ్జ్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా... వారు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే అనూష ఎందుకు సూసైడ్ చేసుకుందనే విషయం తెలియాల్సి ఉంది. యువతి మృతి విషయంపై తల్లిదండ్రులకు సమాచారం అందించారు పోలీసులు. కానీ యువతి ఆత్మహత్యపై కుటుంబ సభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. అసలు యువతి లాడ్జ్‌కు ఎందుకు వచ్చింది.. యువతితో పాటు ఎవరైనా వచ్చారా.. ఆత్మహత్యకు గల కారణాలు ఏంటి.. యువతిది ఆత్మహత్యా లేక హత్యా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి



**హైదరాబాద్,జూన్25 ( వెలుతురు):**
ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో మొక్కలు నాటాలని మేడ్చల్ జిల్లా బీజేపీ కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాధవరం కాంతరావు, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేటలో ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాన్ని కాలుష్యరహితంగా మార్చాలన్న ఉద్దేశంతో ప్రధాని మోదీ పిలుపు ఇచ్చారని, మన ఇంటికి ఇరువైపులా, ఖాళీ ప్రదేశాలు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అడవులు రోజురోజుకు అంతరించి పోతున్నాయని దానివల్ల వర్షాలు తగ్గడమే కాకుండా సూర్యతాపం మరింత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బీజేపీ కన్వీనర్ శ్రీకర్‌రావు, పద్మయ్య, ఎర్రస్వామి, మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకి, లీగల్‌సెల్ సద్గుణరెడ్డి, రవిగౌడ్, రేవతి, శోభరాజన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై కీలకతీర్పు

**- 90 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు**




**హైదరాబాద్,జూన్25 ( వెలుతురు):**
ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు కీలకతీర్పునిచ్చింది. 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 30 రోజులు సమయం కావాలని ప్రభుత్వం కోరింది.. ఎలక్షన్ కమిషన్ 60 రోజుల సమయం కోరింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, ఎన్నికల సంఘం అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న జస్టిస్ మాధవి బెంచ్ ధర్మాసనం మూడు నెలల్లో ఎన్నికలను నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొంది. ఇక, రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించడం లేదంటూ దాదాపు ఆరు పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే. దీనిపై గత కొన్నాళ్లుగా వాదనలు కొనసాగుతున్నాయి. ఎన్నికల నిర్వహణపై నల్గొండ జిల్లా సర్పంచులు పిటిషన్లు వేశారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ జరిపింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే ఇంకా పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలనే నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పిటీషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు తీర్పు బుధవారం నాటికి రిజర్వ్ చేసింది.

## అంగుష్టమాత్రుడితో అపర భగీరథుడికి పోలికా..?

### ఏ బేసిన్ ఎక్కడుందో రేవంత్‌కు తెలుసా..? : నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్,జూన్25 ( వెలుతురు):**
అంగుష్టమాత్రుడితో..అపర భగీరథుడు కేసీఆర్‌కు పోలికా.. అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఏ బేసిన్ ఎక్కడుందో తెలియదు.. దేవాదుల ఎక్కడుందో తెలియదు.. మరి కేసీఆర్ వచ్చి మీకు ఏం చెప్పాలి. తెలంగాణ ప్రాజెక్టులు, కేంద్రం తీరుపై నిండు శాసనసభలో కేసీఆర్ సమూలంగా వివరించారు.. అప్పుడు నీవున్న పార్టీ సభ నుండి పారిపోయిందని ఎద్దేవా చేశారు. మీరు లేవనెత్తే అంశాలకు శాసనసభలో ఉన్న కేటీఆర్, హరీష్ రావు లేదా గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డిలు సమాధానం ఇస్తారు.. వారు చెప్పే అంశాలకు ప్రజలు కన్విన్స్ అవుతారో లేదో చూద్దాం. మీరు ఎన్ని గంటలు మాట్లాడతారో.. దమ్ముంటే వీళ్లకు కూడా అంతే సమయం మైక్ కట్ చేయకుండా ఇవ్వండి అని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ కూలి ఎనిమిది మంది మరణించారు.. వారి శవాలను బయటకు తేలేకపోయారు అయినా మీకు సిగ్గు లేదు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే వాటిని బాగు చేయకుండా కాళేశ్వరం కూలేశ్వరం అని అంటారా కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం అని చెబితే రాష్ట్రంలో బడి పిల్లలకు కూడా అర్థం అయింది కానీ.. రేవంత్ రెడ్డికి అర్థం కాకుంటే మేము ఏం చేస్తాం.. తెలంగాణ ప్రాజెక్టులకు నీటి లభ్యత లేదు అని అనేకమార్లు చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాశాడు.. మరి ఇప్పుడు ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడి నుండి వస్తాయి..? కేంద్రం ఎందుకు వివక్ష చూపుతుంది.. అకారం కోసం ఆంధ్రప్రదేశ్‌కు అనుమతులు ఇస్తారా? పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ అనుమతి తప్ప అన్నీ ఉన్నాయి.. పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు లేవని కేంద్రం డీపీఆర్ వెనక్కు పంపింది.. మరి సీఎం ఏం చేస్తున్నాడు.. అని నిరంజన్ రెడ్డి నిలదీశారు. విభజన చట్టం ప్రకారం కొత్తగా ఏ ప్రాజెక్టు కట్టినా అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనుమతి తీసుకోవాలని చెప్పింది.. కానీ అసలు సమావేశమే ఏర్పాటు చేయకుండా రూ.82 వేల కోట్లతో గోదావరి బనకచర్లకు అనుమతులు ఎందుకు కేంద్రం ఆ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడం వెనక అసలు వ్యవహారం కేంద్రంలో చంద్రబాబు మద్దతు ఇవ్వడమే కారణం కాదా బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం తిరస్కరించాలి.. దానికి ఎలాంటి అనుమతులు కేంద్రం ఇవ్వకూడదు. దానికి ఎలాంటి అనుమతులు వచ్చినా తెలంగాణకు శాశ్వత ప్రమాదం తప్పదు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులను అడ్డుకోవాలి. కేసీఆర్ మీద, కాళేశ్వరం మీద మాట్లాడడం మానేసి బనకచర్ల అనుమతుల మీద కేంద్రంతో పోరాడాలి. ఒక్కసారైనా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని సీఎం, మంత్రులు పూర్తిగా పరిశీలించారా అసలు నీళ్లు ఎలా పారుతాయో వీరికి తెలుసా అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో 90 శాతం పనులు పూర్తయ్యాయి.. కనీసం పది శాతం పనులు పూర్తి చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు.. పాలమూరు బిడ్డనని చెప్పుకుంటూ ఎందుకు పూర్తి చేయడం లేదు. ఈ ప్రభుత్వం చివరిదశలో నీళ్లిచ్చి కేసీఆర్ పెండింగ్ పెడితే మేము పూర్తి చేశాం అని చెప్పుకునే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రి చనిపోతే దినవారాలకు నీళ్లు లేవని శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు రికార్డులలో ఉన్నాయి.. ఆ దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీనే.. అప్పుడు రేవంత్ తెలుగుదేశం పార్టీలో ఉన్నాడు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాంగ్రెస్ పార్టీ నీళ్లు ఇచ్చింది కేవలం 13 వేల ఎకరాలకే.. కేసీఆర్ హయాంలో దానిని 4 లక్షల ఎకరాలకు పైగా సాగునీళ్లు ఇచ్చాం.. కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.5789 కోట్లు ఖర్చయ్యాయి.. అందులో రూ.4 వేల కోట్లు కేసీఆర్ హయాంలోనే ఖర్చయ్యాయి. పైసలు ఖర్చు చేసిన ప్రతిసారీ కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ అభాండాలు మోపలేదు.. సీఎం స్థానంలో ఉంటూ నిత్యం కేసీఆర్‌ను ఆడిపోసుకోవడం శోచనీయం. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమంలో కేసీఆర్ తనను నిత్యం దూషించిన వారిని కూడా అక్కున చేర్చుకున్నారు.. అది నిజమైన నేతల లక్షణం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

**హైదరాబాద్, జూన్25 ( వెలుతురు):**
ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేవీస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పలుమార్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిపై పోలీసుల రైడింగ్ కూడా జరిగింది.




## తేజేశ్వర్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

**హైదరాబాద్, జూన్25 ( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు, ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఈ కేసులో ప్రధాని నిందితుడైన బ్యాంక్ మేనేజర్ తిరుమలరావును పోలీసులు బుధవారం శంషాబాద్ ఎయిర్‌ఫోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను పెళ్లైన నెల రోజులలోపే భార్య ఏకంగా ఐదు సార్లు హత్య చేసేందుకు ప్రయత్నించింది. ఫైనల్‌గా ఆరోసారి ఆమె అనుకున్నది సాధించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తేజేశ్వర్ భార్య ఐశ్వర్య.. నెల రోజుల క్రితం తేజేశ్వర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కానీ, అంతకంటే ముందు ఐశ్వర్యకు కర్నూల్‌లోని ఓ బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న తిరుమలరావు అనే వ్యక్తితో సంబంధం ఉంది. తిరుమలరావు పనిచేసే బ్యాంక్‌లో ఐశ్వర్య తల్లి పనిచేసేది. ఈ క్రమంలోనే ఆమెకు, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుకు శారీరక సంబంధం ఏర్పడింది. ఆ తర్వాత తిరుమలరావుకు ఐశ్వర్యతో కూడా పరిచయం అయింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. తిరుమలరావుకి అప్పటికే వివాహం అయినా అతనికి పిల్లలు లేరు. దీంతో.. ఐశ్వర్యను రెండో వివాహం చేసుకోవాలని తిరుమలరావు భావించాడు. అందుకే ఐశ్వర్య కూడా ఒప్పుకుంది. ఇలా ఏకకాలంలో తల్లీ కూతుళ్లతో తిరుమలరావు సంబంధం కొనసాగించాడు. కానీ, గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను ఐశ్వర్య పెళ్లి చేసుకుంది. కానీ పెళ్లైన కొన్ని రోజులకే తిరుమలరావుతో ఐశ్వర్య మళ్లీ టచ్‌లోకి వెళ్లింది. ఎలాగైనా తేజేశ్వర్‌ను వదిలించుకొని నీతో వచ్చేస్తానంటూ అతనికి చెప్పింది. దీంతో తిరుమలరావు, ఐశ్వర్య కలిసి తేజేశ్వర్ హత్యకు ప్లాన్ వేశారు. తిరుమలరావు తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు కొంత మందికి 75 వేల సుపారీ ఇచ్చాడు. అతడి వద్ద డబ్బు తీసుకున్నవారిలో ప్రధాన నిందితుడైన మనోజ్ అనే వ్యక్తి. తేజేశ్వర్ సర్వేయర్ కావడంతో సర్వే పేరుతో అతణ్ని బయటకు తీసుకెళ్లాడు. ఈనెల 17న తేజేశ్వర్ ను ల్యాండ్ సర్వే పేరుతో నగేష్, పరశురాం, రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఇంట్లోంచి బయటకు పిలిచారు. కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు. ముందు సీట్లో కూర్చున్న తేజేశ్వర్ మెడ పట్టుకొని రాజు, పరశురామ్ కత్తితో పొడిచారని తెలిపారు పోలీసులు. ఆ తరువాత డ్రైవర్ సీట్లో ఉన్న నగేష్ తేజేశ్వర్ కడుపులో కత్తితో పొడిచాడన్నారు. చనిపోయిన తరువాత కర్నూలు శివారులో మృతదేహాన్ని పడేశారు. డెడ్‌బాడీని చూసిన తరువాత సుపారీ బ్యాచ్ కి రూ.2లక్షలు ఇచ్చాడు తిరుమలరావు. మర్డర్‌కు ముందు బ్యాంక్ నుంచి తిరుమలరావు రూ.20 లక్షల లోన్ తీసుకున్నాడు. ఆ హత్య తరువాత ఐశ్వర్యతో కలిసి లడఖ్ వెళ్లేందుకు తిరుమలరావు ప్లాన్ వేసుకున్నాడు. అయితే తేజేశ్వర్ కనిపించడం లేదంటూ అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని.. తేజేశ్వర్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గద్వేల్ పోలీసులు కర్నూల్‌కు వెళ్లి ఓ చెరువు వద్ద తేజేశ్వర్ మృతదేహాన్ని కనిపెట్టారు. మృతదేహంపై అమ్మ అనే పచ్చబొట్టు ఆధారంగా అది తేజేశ్వర్ మృతదేహంగా నిర్ధారించారు.




## కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు'

**న్యూఢిల్లీ,జూన్25 ( వెలుతురు):**
ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com